వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
బుధవారం 17 జనవరి 2024

## అమ్మవారి శాలలో వైభవంగా సంక్రాంతి సంబరాలు

బద్వేలు రూరల్ , జనవరి16 (ప్రభాతవార్త )



సంక్రాంతి పండుగను పురస్కరించు కుని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి సన్నిధి లో ఆర్యవైశ్య వర్తక సంఘం, యువ జన సంఘం, మహిళా మండలి ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కేవి.సుబ్బారావు, సెక్రటరీ కొలిశెట్టి నాగరాజ కమిటి సభ్యుల ఆధ్వర్యంలో వాసవిమాతకు ప్రత్యేక పూజలను నిర్వహిం చారు. కార్యక్రమానికి ఆర్యవైశ్య వర్తక సంఘం గౌరవాధ్యక్షులు పీవీఎన్. ప్రసాద్, రాచపూడి సాయిక్రిష్ణ, వైవీయూఈసీ మెంబర్ కొండపలి సుబ్బా రావు, మార్కెట్‌యార్డు డైరెక్టర్‌పబ్బతి చంద్రశేఖర్, కౌన్సిలర్ చెవుల వెంకటేశ్వర్లుతో పాటు పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు. అనంతరంమహిళా మండలి అధ్యక్షురాలిగా దేవతి లలిత ప్రమాణ స్వీకారోత్సవం చేపట్టారు. కార్యక్రమంలో స్టేట్ మహిళా మండలి అధ్యక్షురాలు కొండపలి దేవి, మాజీ అధ్యక్షురాలు చింతకుంట ధనమ్మ, గంగిశెట్టి దనమ్మ, పబ్బతి శ్రీదేవి, తులసిదేవి, కుప్పం శర్వాణి, పబ్బతి సత్యనారాయణతో పాటు పలువురు కమిటి సభ్యులు, ఆర్యవైశ్య ప్రముఖులు వ్యాపారులు పాల్గొన్నారు.

## నారాలోకేష్‌ను కలిసిన పఠాన్‌ఖాదర్‌ఖాన్

మదనపల్లె, జనవరి 16 ప్రభాతవార్త :



టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను మాజీ సర్పంచ్, టిడిపి ముస్లిం మైనార్టీ నాయకులు, తాజ హోటల్స్ అధినేత పఠాన్‌ఖాదర్‌ఖాన్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సంద ర్భంగా నారాలోకేష్‌బాబు మాట్లాడుతూ మదనపల్లె నియోజకవర్గంలో పార్టీ బలోపేతంపై పలు సూచనలు, సలహాలు చేశారు. ముస్లిం మైనార్టీలలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, రాబోయే ఎన్నికల్లో నియోజకవర్గంలోని ముస్లిం మైనార్టీల అందరనూ కలసికట్టుగా వచ్చి కష్టపడి పని చేసి టిడిపిని గెలిపిం చాలని కోరినట్లు తెలిపారు.

# అంబేద్కర్ విగ్రహావిష్కరణకు తరలిరండి

### ప్రజలకు రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్ మారుముడి విక్టర్ ప్రసాద్ పిలుపు



కడప జనవరి 16, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహం, స్మృతివనం ప్రారంభోత్సవానికి ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ మారుముడి విక్టర్ ప్రసాద్ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో కనీవిని ఎరుగని విధంగా చరిత్రాత్మకమైన స్వరాజ్ మైదానంలో 20 ఎకరాలలో 400 కోట్ల రూపాయలతో 125 అడుగుల ఎత్తు ఉన్న డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఈనెల 19న రాష్ట్ర ముఖ్యమంత్రి ఆవిష్కరిస్తారన్నారు. విగ్రహంతో పాటు 3,000 మంది కూర్చునే మల్టీ కన్వెన్షన్ హాల్, ఓపెన్ థియేటర్, లైబ్రరీ, ధ్యానం కోసం ప్రత్యేక హాల్, గ్రీనరి ఏర్పాటు చేసి అద్భుతమైన కళాఖండంగా ప్రభుత్వం తీర్చి దిద్దిం దన్నారు. అంబేద్కర్ అందించిన రాజ్యాంగంతోనే దేశంలో ప్రజలు స్వేచ్ఛగా, సమానత్వంగా ఉన్నారని, ప్రపంచంలో అంబేద్కర్ స్థానం ఎంతో గొప్పదని, ఆయన మహోన్నత వ్యక్తి అన్నారు. అంబేద్కర్ అందరివాడు అన్నారు. పార్టీలకు, కులాల కు, మతాలకు, అతీతంగా ఈ విగ్రహావిష్కరణలో ప్రతి ఒక్కరు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సోషల్ వెల్ఫేర్ డిడి సరస్వతి, సమాచార శాఖ సహాయ సంచాలకులు వేణుగోపాల్ రెడ్డి, సంఘ నాయకులు, పాల్గొన్నారు.

# కొండెక్కిన కూరగాయల ధరలు

### రెండు రోజుల్లోనే రూ.70దాటిన ధరలు

మదనపల్లె, జనవరి 16 ప్రభాతవార్త :



మదనపల్లె విజిటేబుల్ మార్కెట్‌లో రెండు రోజులుగా ధరలు పెరిగాయి. చలికాలంలోనూ వేడెక్కిస్తున్న కూరగాయల ధరలు... సంక్రాంతి పండుగకు భారీగా పెరిగిన ధరలు... బీరకాయ, క్యాప్సికం, చిక్కుడు, కాకరకాయ, వంకాయ అదే దారిలో పరుగెడుతున్నాయి... అదే దారిలో సంతలో కూడా బెంబేలెత్తుతున్న ప్రజలు, సామాన్యులు. చలికాలంలోనూ ఈ కూరగాయ ధర చూసినా భగ్గుమంటుంది. గతంలో ఎన్నడూ లేని విధంగా అనూహ్యంగా పట్టణంలో కూయగారల ధరలు మండిపోతున్నాయి. అంతో ఇంతో తక్కువకు లభిస్తాయనుకునే వారపుసంతలో సైతం పరిస్థితి మారింది. అక్కడ కూడా కూరగాయల ధరలు భగ్గుమంటున్నాయి. వారపుసంతలోనే కూరగాయాల ధరలు ఇలా మండిపోతుంటే ఇక రీటైల్స్ మార్కెట్లలో పరిస్థితి దారుణంగా ఉంది. కూరగాయల కోసం మార్కెట్‌కు వెళ్ళాలంటేనే ప్రజలు జంకుతున్నారు. పేద, మధ్యతరగతి ప్రజలు కూరగాయాలను చూసి వామ్మో ఇవేం ధరలంటూ బెంబేలెత్తుతున్నారు. కూరగాయాలు కొనాలంటే హడలిపోయే పరిస్థితి ఏర్పడింది. భారీగా పెరిగిన ధరలతో ఆందోళన వ్యక్తమవుతోంది. 15రోజుల క్రితం కాస్త అందుబాటులో ఉన్న కూరగాయాల ధరలు ఒక్కసారిగా పెరగడమే కాకుండా గతంలో

జేబులో రూ.300తీసుకొని మార్కెట్‌కు వెలితే సంచికి వచ్చేవి. నేడు ఆ పరిస్థితి కరువైంది. ప్రస్తుతం ఇదే డబ్బుకు రోజుకు సరిపడా కూరగాయలు వచ్చే పరిస్థితి లేదు. రెండు కిలోల కాయలను కొనాలన్నా చాలడం లేదు. టమోటా నోరూరించినా ధరలను చూసి నాలక్కర్చుకోవాల్సి వస్తోంది. కిలో టమోటా రూ.30 పలుకుతున్నాయి. ఇక బీరకాయ, కాకరకాయ, చామగడ్డ, దొండకాయ, ముల్లంగి, వంటివి ఏమైనా తీసుకోవాలన్నా అధిక ధరలు పలుకుతున్నాయి. ఆకుకూరల్లో వాడే కొత్తమీర కట్ట రూ.25నుంచి 35లు అమ్ముతున్నారు. కరివేపాకు రూ.15, బచ్చలాకు రూ.15, పొదినా రూ.15, నిమ్మకాయలు డజను రూ.120, పాలాకు రూ.15, తొటకూరాకు రూ.15 ఇలా ఏ కాయలు తీసుకోవాలన్నా, ఆకుకూరలు తీసుకోవాలన్నా అధిక ధరలే. ఎర్రగడ్డలు రూ.40, తెల్లగడ్డలు రూ.200, అల్లం రూ. 150, కందగడ్డ రూ.70, క్యాబేజి రూ.30, క్యారేట్ రూ.80, బీట్‌రూట్ రూ.80 ఇలా మార్కెట్‌లోనే కాకుండా సాధారణంగా వారపుసంతలో కూరగాయాల ధరలతో పోల్చితే ఆకుకూరలు తీసుకొందామన్న ప్రజలకు ఇవి కూడా అందుబాటులో ఉండడం లేదు.

**కూరగాయలు పదిరోజుల క్రితం : నేడు**

| కూరగాయలు | పదిరోజుల క్రితం | నేడు |
|---|---|---|
| టమెటా | రూ.10 | రూ.40 |
| వంకాయ | రూ.30 | రూ.80 |
| బీరకాయా | రూ.40 | రూ.80 |
| కాకరకాయ | రూ.25 | రూ.100 |
| బీన్స్ | రూ.15 | రూ.100 |
| దొండకాయ | రూ.30 | రూ.80 |
| క్యారెట్ | రూ.40 | రూ.80 |
| చామగడ్డ | రూ.40 | రూ.50 |
| క్యాప్సికం | రూ.35 | రూ.60 |

# ఘనంగా కనుమ పండుగ వేడుకలు

### – రైతు ఇచ్చే గౌరవానికి ప్రతీక కనుమ పండుగ

అన్నమయ్య ప్రతినిధి - ప్రభాతవార్త



అన న్నమయ్య జిల్లా వ్యాపితంగా కనుమ పండుగ సంబరాలు ఆకాశన్నం టాయి. శ్రమైక జీవనంలో తమతో పాటు వ్యవసాయ క్షేత్రంలో కష్టపడుతున్న నోరులేని జీవాలకు రైతు ఇచ్చే గౌరవానికి ప్రతీక గా కనుమను భావిస్తారు. అందువల్ల పశు పక్ష్యాదులకు మనిషి జీవితంలో ఎంత ప్రాముఖ్యత ఉందో వివరించే పండుగగా ఈ రోజును పరిగణిస్తారు. కనుమను పశువుల పండుగగా వ్యవహరిస్తారు. పంటలు చేతికి అందడంలో తమకు సహాయపడిన పశుపక్ష్యా దులను ఈ కనుమ పండుగ నాడు పూజి స్తారు. పక్షులు కూడా రైతన్న నేస్తాలే. అందుకే వాటి కోసమే అన్నట్టు ఇంటి గుమ్మానికి ధాన్యపు కంకులు వ్రేలాడదీస్తారు. కనుమ పండుగ నాడు దాదాపుగా 90శాతం పైగా గ్రామాల్లో తమ ఇంట ఉన్న పశువు లన్నింటిని (ఎద్దులు, ఆవులు, ఎనుములు, దున్నపోతులు) పొలాల్లోని బావుల వద్ద్దకు, నీరున్న కుంటల వద్దకు, లేకుంటే ఇంటి వద్దే తీసుకెళ్ళి స్నానం చేయించి, వాటి కొమ్ములకు రంగులు పూసి, వాటి మెడలో వివిధ రకాల దండలు వేసి అలంకారం చేసి మరీ పూజించారు. మంచి కోడెలున్న వారు వాటి కొమ్ములను ఇత్తడి కుప్పెలు తొడిగి, మెడలో మువ్వల పట్టీలు, మూతికి మూజంబరాలతో అలంకరించారు. అన్నింటికి కొత్త పగ్గాలు వేశారు. పెద్దల పండుగగా చెప్పుకునే సం క్రాంతి పండుగల్లో అతి ముఖ్యమైంది కనుమ పండుగ కూడా ఒకటి. మూడు రోజుల పాటు ఎంతో సందడిగా జరిగే సంక్రాంతి పండుగల్లో కనుమ పండుగ వేడుకలు పట్టణాలతో పోలిస్తే గ్రామీణ ప్రాంతాల్లోనే ఘనంగా జరుపుకున్నారు. అయితే కనుమ పండుగ రోజున ప్రయాణాలు చేయకూడదంటూ పూర్వకాలంలో పెద్దలు పెట్టిన ఆచారం వెనుక ఓ గొప్ప ఔన్న త్యమే దాగి ఉందంటారు. వాస్తవానికి పూర్వం ప్రయాణాలకు ఎక్కువగా ఎడ్ల బండ్లనే ఉపయోగించేవారు. కనుమ రోజున ఎడ్డను పూజించి వాటికి పూజలు చేస్తారు కనుక అ ఒక్క రోజైనా వాటికి కష్టపెట్టకుండా ఉంచాలనే గొప్ప భావనతో బళ్ళు కట్టకుండా చూసేందుకే ప్రయాణమే వద్దని చెప్పేవారు. అందువల్ల పశు పక్ష్యాదులకు మనిషి జీవితం లో ఎంత ప్రాముఖ్యత ఉందో వివరించే పండుగగా కనుమ పండుగ రోజును పరిగణిం చడం ఆనవాయితీగా వస్తున్న ఆచారం. కొన్ని చోట్ల కనుమ పండగ నాడు వనమూలికలు, ఔషధ మొక్కలు, కొన్ని నిర్దిష్టమైన చెట్ల ఆకులు, బెరుడులు, కొన్ని చెట్ల పూలు, వేర్లు, కాండాలు, గడ్డలు, మద్ది మాను, నేరేడు మానుచెక్క, మోదుగ పూలు, నల్లేరు, మారేడుకాయ ఇలా అనేక మూలికలు రైతులు సేకరించి ఇంటికి తీసుకొచ్చి వాటిని కత్తితో చిన్న ముక్కలుగా చేసి, ఆ తర్వాత దానికి పెద్ద మొత్తంలో ఉప్పుచేర్చి రోట్లో వేసి బాగా దంచి మెత్తటి పొడిలా చేస్తారు. దీనిని ఉప్పుచెక్క అంటారు. దీన్ని పశువులకు తినిపించడం కూడా చాలా గ్రామాల్లో ఆనవాయితీ వస్తున్న సంప్ర దాయం. ఏడాదికి ఒకమారు ఈ ఉప్పుచెక్కను తినిపిస్తే అది పశువులకు సర్వరోగ నివారిణి అని రైతుల నమ్మకం. అందులో ఉన్నవన్నీ ఔషధాలు, వన మూలికలే. ఇలా రకరకాలుగా ఆయా ప్రాంతాల్లో సంప్రదాయా లను అనుసరించి కనుమ పండుగ వేడుకలను రైతులు

### ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి కృషితో రూ. 8కోట్ల నిధులతో

## నూతన శోభ సంతరించుకున్న నారాయణరెడ్డిపల్లి జగనన్న కాలనీ

రాయచోటి జనవరి 16, ప్రభాతవార్త



జగనన్న ప్రభుత్వం వచ్చాక పేదల కళ్ళలో సంతోషాల కాంతులు విరుస్తు న్నాయి. నవరత్నాలు-అందరికీ ఇళ్లు కార్యక్రమంలో భాగంగా ఎంఎల్‌ఏ శ్రీకాంత్ రెడ్డి కృషితో రాయచోటి నియోజక వర్గంలో 20 వేలకు పైగా పక్కా గృహాలు మంజూరు అయ్యాయి. నియోజక వర్గవ్యాప్తంగా 93 జగనన్న కాలనీలు నిర్మిత మవుచున్నాయి. జగనన్న కాలనీలలో ప్రభుత్వం మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇచ్చింది. రోడ్లు, నీరు,విద్యుత్ సదుపాయాలు కల్పిస్తోంది. రాయచోటి పట్టణ పేదల కోసం 250 ఎకరాలలో నిర్మాణమవుచున్న నారాయణ రెడ్డి గారిపల్లె జగనన్న కాలనీని మరో పట్టణంగా తీర్చి దిద్దేందుకు ఎంఎల్‌ఏ శ్రీకాంత్ రెడ్డి అనునిత్యం కృషి చేస్తున్నారు. ఈ కాలనీలో రూ 8కోట్ల వ్యయంతో చేపట్టిన విద్యుద్దీ కరణ పనులు పూర్తి కావడంతో దేదీప్యమానమై కాలనీ సరికొత్త శోభను సంత రించుకుంది.2 వేల విద్యుత్ స్తంభాలు, వెయ్యి స్ట్రీట్ లైట్లు,90 ట్రాన్స్ ఫార్మర్లు, 33/11 కెవి సబ్ స్టేషన్ ఏర్పాటులతో ఈ ప్రాంతం జిగేల్ మంటూ మెరిసిపోతోంది.

### కోళ్ల పందేరంలో

# కోస్తాను తలపించిన పులివెందుల

### – చేతులు మారిన కోట్ల రూపాయలు?

పులివెందుల, జనవరి 16, ప్రభాతవార్త



సంక్రాంతి సంబరాలలో ఈ ఏడాది పులివెందుల కోస్తాను తలపించింది. సంక్రాంతి సంబరాలలో టెన్టులు వేసి కోడిపందేలు జరపడం కోస్తాలో ఆనవాయితిగా వస్తోంది. అయితే ఎప్పుడూ లేని విధంగా ఈ దఫా పులివెందుల నియోజకవర్గంలో కూడా కోస్తాను తలపించేలా టెన్టులు వేసి కోడిపందేరాలు జోరుగా సాగాయి. వేముల మండలంలోని పెండ్లూరు, పులివెందుల మండలం లోని యర్రబల్లె కొత్తపల్లె, ఎర్రిపల్లె, ఉలిమెళ్ల గ్రామాల్లో పందేలు జోరుగా సాగాయి. ఈ పందేల గురించి తెలిసినా కూడా పోలీసులు అటువైపు వెళ్లకపోవడం గమనార్హం. రాజకీయ పార్టీ మీటింగ్‌లకు, ధనవంతులు నిర్వహించే ఫంక్షన్‌లకు వివిధ ప్రాంతాల నుండి వందల సంఖ్యలో వచ్చిన కార్లు దారుల వెంట బారులు తీరాయి. సోమ, మంగళవారం రెండు రోజుల్లోనే కోడిపందేలలో కోట్ల రూపా యలు చేతులు మారాయి. ఇక్కడ కోడిపందేలు నిర్వహిస్తున్నట్లు తెలియడంతో రాయలసీమలోని వివిధ జిల్లాల నుండి పందెం దారులు పెత్త ఎత్తున తరలివచ్చారు. ఒక కోడి పందేనికి సుమారు రూ.లక్షలలో కోడిపందెం నిర్వహిం చడం జరిగింది. గత రెండు రోజుల నుండి ఈ కోడిపందెం పెద్దఎత్తున నిర్వహిం చడం జరిగింది. ఈ రెండు రోజుల్లో సుమారు కోట్ల రూపాయల వరకు పందెం జరిగినట్లు సమాచారం. అదే విధంగా ఆయా ప్రాంతాల నుండి తెచ్చిన కోళ్లను ప్రదర్శనగా ఉంచి పోటీకి సై అంటే సై అని పందేలు నిర్వహించారు. ఈ కోడిపందేలకు సంబంధించి కోర్టు, ప్రభుత్వం కోడికి కాలి కత్తి కట్టకుండా శాంతియుతంగా పందెం ఒక వినోదంగా నిర్వహించుకోవాలని ఆదేశాలు ఉన్నప్పటికీ ఇవన్నీ పక్కనపెట్టి నిబంధనలకు విరుద్ధంగా కోడికాళ్లకు కత్తి కట్టి ఆ మూగజీవాల ప్రాణాలతో చెలగాటం ఆడుకున్నారు. రాష్ట్రంలో ఎక్కడ ప్రభుత్వ నిబంధన విరుద్ధంగా ఏ కార క్రమం జరగకూడదని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినప్పటికీ ముఖ్యమంత్రి సొంత మండలంలోనే పెద్దఎత్తున కోడిపందేలు నిర్వహించడం అందరికీ విస్మయానికి గుర్తి చేస్తోంది. లింగాల మండలంలోని పలు గ్రామాల్లో కూడా కోడిపందెం వద్ద ఘర్షణ జరిగినట్లు సమాచారం. పులివెందుల పట్టణానికి చుట్టుపక్కల పెద్దఎత్తున టెన్టులు వేసి కోడిపందేలు నిర్వహిస్తోంటే పోలీసులు ఎందుకు దాడులు నిర్వహించలేదని ప్రజలు విమర్శిస్తున్నారు. రాజకీయ నాయకులు, ధనవంతులు నిర్వహించే వాటిపైన పోలీసులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారన్న విషయం అర్థమవుతోంది అని ప్రజలు చర్చించుకుంటున్నారు. సామాన్యులను అయితే తాట తీయడంలో పోలీసు యంత్రాంగం ముందు ఉంటుంది. కోడిపందేలు నిర్వహించే నిర్వాహకుల నుండి పెద్ద ఎత్తున ఆమ్యామ్యాలు అందాయని, అందుకే కోట్ల రూపాయల కోడి పందేలు జరుగుతున్నా అటువైపు వెళ్లలేదన్న విమర్శలు వినిపిస్తు న్నాయి. గతంలో పులివెందుల ప్రాంతంలో దొంగగా ఆడుకునే కోడిపందేరాలు నేడు టెన్టులు వేసి ఆడుతుండటం అందరినీ విస్మయానికి గురిచేస్తోంది. ఏదిఏమైనప్పటికీ పులివెందుల సంక్రాంతి సంబరాలు నిర్వహించడంలో కోస్తాను తలపించింది అనడంలో ఎటువంటి సందేహం లేదు.

### ప్రభుత్వ పథకాలను

# విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### ఆర్టీ పోస్టర్ విడుదలలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి




రాయచోటి,జనవరి 16, ప్రభాత వార్త :

ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని వైఎస్ఆర్‌సిపి ఐటి వింగ్ సభ్యులకు ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి సూచించారు. మంగళవారం రాయచోటి పట్టణంలోని వైఎస్ఆర్ సిపి కార్యాలయంలో జరిగిన వైఎస్ఆర్ సిపి ఐటి విభాగపు ఎన్‌రోల్ జగన్ ఐటి ఆర్మీ పోస్టర్‌ను శ్రీకాంత్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో అర్హతే ఆధారంగా సంక్షేమ పథకాలు ప్రతి ఇంటా అందుతున్నాయన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎంగా బాధ్యతలు చేపట్టాక గ్రామ సచివాలయ వ్యవస్థను అందుబాటులోకి తీసుకు రావడం ద్వారా సుమారు ఒకటన్నర లక్షల శాశ్వత ఉద్యోగ అవకాశాలు కల్పించారన్నారు. నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తూ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలను మెరుగు పరుస్తోందన్నారు. ఇంజనీరింగ్ పట్టభద్రులకు మెరుగైన ఉద్యోగ అవకాశాల కల్పనే లక్ష్యంగా వైసీపీ ఐటి విభాగం దృష్టి సారించాలన్నారు. టిడిపి పాలనలో చెప్పుకునేదానికి శాశ్వత అభివృద్ధి పథకం ఏ ఒక్కటీ లేదన్నారు. రాయచోటి ప్రాంతానికి చెందిన ఐటి ఉద్యోగులఉు సొంతూర్లపై మమకారంతో వారి ప్రాంతాల అభివృద్ధిలో భాగస్వాములు అవుచుండడం అభినందనీయమన్నారు. వైఎస్ఆర్ సిపి ఐటి సౌన్యం అంతా గ్రామీణ ప్రాంతాలకు వెళ్లి అక్కడ గ్రామీణ యువత, ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లతో మమేకమై వారి సాధక బాధలు తెలుసుకుని వారికి మంచి ఉద్యోగ అవకాశాలఉు కల్పించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఉద్యోగులచే చురుగ్గా సభ్యత్వాలను నమోదు చేయించాలని శ్రీకాంత్‌రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో స్టేట్ సివిల్ సప్లైస్ డైరెక్టర్ పోలు సుబ్బారెడ్డి, ఐటి వింగ్ స్టేట్ సెక్రటరీలు రమేష్‌రెడ్డి, ధర్మారెడ్డి, గాలివీడు మండలం సచివాలయ కన్వీనర్ నల్లబత్తుని వెంకటరెడ్డి, మాలసాని అనీల్, ప్రవీణ్, కుమార్‌రాజు, జయచంద్ర, గణేష్, రాంమోహన్, పాల్గొన్నారు.

# అరటి పరిశ్రమ మౌళిక సదుపాయాల కల్పనకు టెండర్లు

### 600 మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన కోల్డ్‌స్టోరేజి ఛాంబర్లు

### కడప - అనంతపురం రైతులకు ప్రయోజనకరం



రాజంపేట అర్బన్, జనవరి 16 ప్రభాతవార్త

రాష్ట్రంలోనే అరటిని సాగుచేసే జిల్లాల్లో ముందు వరుసలో ఉండే ఉమ్మడి కడపజిల్లా, అనంతరపురం జిల్లాల రైతుల సుధీర్ఘ కల నెరవేరనుంది. అరటిపంట సాగుచేసిన రైతులకు ప్రకృతి వైపరీత్యాలు, గిట్టుబాటు ధర లేకపోవడం ప్రధాన సమస్యలుగా మారాయి. దశాబ్దాలుగా కోల్డ్‌స్టోరేజిలు ఏర్పాటు చేసి మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలని అరటి రైతులు డిమాండ్ చేస్తూ వస్తున్నారు. గత 6 నెలల క్రితం రాష్ట్ర ప్రభుత్వం అరటి, టమోటా, వేరుసెనగ పంట ఉత్పత్తులు పెంచేం దుకు మార్కెటింగ్ సౌకర్యాన్ని కలి ్పంచేందుకు కడపజిల్లాలో పులివెందు లలో అరటి పంటకు అనంతపురం, చిత్తూరు జిల్లాలకు అనుకూలంగా ఉంటుం దని, అనంతపురం జిల్లాలో టమోటా పరిశ్రమ, కర్నూలు జిల్లాలో వేరుసెనగ, తృణధాన్యాల పంటల ఉత్పత్తుల మార్కెటింగ్, కోల్డ్‌స్టోరేజిలు ఏర్పాటు చేసేందుకు ఎపి ఫుడ్ ప్రాసెసింగ్ కార్పొరేషన్ ద్వారా పైన పేర్కొన్న మూడు చోట్ల అరటి, టమోటా, వేరుసెనగ పంటల ప్రోత్సాహానికి అవసరమైన మౌళిక సదుపాయాలను కల్పించేందుకు నిర్ణయం తీసుకుంది. అందులో భాగంగా పులివెందులలో ఇంటిగ్రేటెడ్ బనాన ప్యాక్‌హౌస్ ఏర్పాటుకు ఆసక్తి వ్యక్తీకరణ టెండర్లను జారీ చేసింది. ఎపి అగ్రికల్చర్ మార్కెటింగ్ చీఫ్ ఇంజనీర్ ఆదేశాలను పరిశీలిస్తే అరటికాయలను గ్రేడింగ్ చేసి ప్యాకింగ్ చేసి 125 మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన ప్రీ కూలింగ్ ప్యాక్‌హౌస్‌లు ఏర్పాటు చేస్తారు. 600 మెట్రిక్ టన్నుల కోల్డ్‌స్టోరేజి ఛాంబర్లను ఏర్పాటు చేస్తారు. పులివెందుల మండలం బ్రాహ్మణపల్లె వద్ద బనాన ప్యాక్‌హౌస్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. టెండర్ల ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైంది.

# ఉద్యోగుల సంక్షేమాన్ని గాలికొదిలిన రాష్ట్ర ప్రభుత్వం

యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయ్‌కుమార్

గాలిపటాలు ఎగురవేస్తూ వినూత్న నిరసన




బద్వేల్ జనవరి 16, ప్రభాతవార్త

8 ఉపాధ్యాయుల సంక్షేమాన్ని రాష్ట్ర ప్రభుత్వం గాలికి వదిలేసిందని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయకుమార్ ఆరోపించారు. సోమవారం ఉదయం మకర సంక్రాంతి పండుగను పురస్కరించుకుని బద్వేలులోని ఆర్డీఓ కార్యాలయం వద్ద గాలిపటాలను ఎగరేస్తూ, రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల సంక్షేమాన్ని గాలిపటాలలాగే గాలికి వదిలేసిందని పేర్కొంటూ వినూత్న నిరసనను చేపట్టారు. ఈ సందర్భంగా మాదన విజయ కుమార్ మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయుల సంక్షేమానికి పాటుపడతామని, ఉద్యోగులకు మెరుగైన వేతనాలు చెల్లిస్తామని, తాము అధికారంలోకి వస్తే వారంలోపే కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తామని ఎన్నికలకు ముందు హామీలిచ్చి, ఉద్యోగుల అండదండలతో అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి సర్కార్, గద్దెనెక్కాక ఉద్యోగ, ఉపాధ్యాయులను పూర్తిగా విస్మరించిందన్నారు. మెరుగైన వేతనాలు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం, మాట తప్పి ఉన్న జీతాలలో కోత విధించి చరిత్రకెక్కిందన్నారు. సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తామన్న రాష్ట్ర ప్రభుత్వం మాట తప్పి, మడమ తిప్పి, సిపిఎస్ కంటే దుర్మార్గమైన జిపిఎస్ విధానాన్ని అమలు చేసిందన్నారు. ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణకు పాటుపడతామన్న ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానాన్ని అమలు చేసే సాకుతో జీవో 117 ను అమలు చేసి ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేసిందని విమర్శించారు. ఉద్యోగులు తమ అవసరాల కోసం దాచుకున్న ప్రావిడెంట్ ఫండ్, ఏపీజిఎల్ఐ సొమ్ములను ఉద్యోగులకు తెలియకుండానే ప్రభుత్వం తమ అవసరాలకు వాడుకున్నదని ఆరోపించారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు 18 వేల కోట్ల రూపాయల బకాయిలను చెల్లించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం, చెల్లించకుండా మొండిగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. 2023 జూలై ఒకటో తేదీ నుండి నూతన పిఆర్సీని అమలు చేయాల్సి ఉండగా, కమిషన్ ను నియమించి చేతులు దులుపుకుందే తప్ప విధివిధానాలు రూపొందించి అమలు చేసిన పాపాన పోలేదన్నారు. తక్షణమే నూతన పిఆర్సీ ని అమలు చేయాలని, అంతవరకు 30 శాతం మధ్యంతర భృతిని చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. యుటిఎఫ్ పోరాటానికి తల్గొగ్గిన రాష్ట్ర ప్రభుత్వం ప్రావిడెంట్ ఫండ్‌కు చెందిన బకాయిలలో అరకొర చెల్లింపులు చేసిందన్నారు. అన్ని రకాల బకాయిలను పూర్తి స్థాయిలో చెల్లించే వరకు తమ పోరాటం ఆగదని, అందుకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు టి.శివ ప్రసాద్, బద్వేలు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.దేవానందం, కె.సుధాకర్, గోపవరం మండలం అధ్యక్షులు వీరదాసరి క్రిష్టఫర్, అట్లూరు మండల అధ్యక్షులు సి.కంచిరెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎస్.చెన్నయ్య, పి.చక్రపాణి, ఎస్.మస్తాన్ వల్లి, ఎస్.ఎం.డి.గౌస్, ఎన్.పవన్ కుమార్, డి.కొండయ్య, టి.పెంచలయ్య, చంద్రశేఖర్ రాజు పాల్గొన్నారు

## టపాసులు పేలి ఇద్దరికి గాయాలు

కురబలకోట, జనవరి 16 ప్రభాతవార్త :

కురబలకోటలో మంగళవారం సాయంత్రం టపాసాలు పేలి ఇద్దరు గాయపడ్డారు. పశువులను ఊరేగిస్తుండగా మండల కేంద్రమైన అప్పుగారివీదిలో పశువులను ఊరేగిస్తుండగా టపాసాలు పేలడంతో బసప్పగారివీధికి చెందిన చిన్నప్పల్ల, కొత్తమసీదువీదికి చెందిన మున్నాలకు గాయాలుఅయ్యాయి. చికిత్సలనిమిత్తం 108లో మదనపల్లెలోని జిల్లా ఆసుపత్రికి తరలించారు. వీరిలో చిన్నప్పల్లకు తీవ్ర గాయాలు అయ్యాయి.

## ఘనంగా సంక్రాతి సంబరాలు

పెద్దమండ్యం జనవరి 16 ప్రభాతవార్త

ప్రజలు తెలుగులోగిళ్లలో మూడురోజులపాటు సంక్రాంతిపండుగ సంబరాలను తెలుగుప్రజలు ఘనంగా జరుపుకున్నారు.మంగళవారం పశువులకు స్నానాలు చేయించి, పూలతో, బేలూన్‌లతో ముస్తాబు చేసి, కొమ్ములకు కొప్పులు పెట్టి పూజలు నిర్వహించి చిట్లాకుప్పల వద్దకు తరలించి అక్కడ ప్రత్యేకపూజలు జరిపించి బెదిరింపులు గావించారు. కలకాలం మా జీవితాలు, సుఖసంతోషాలతో పాడిపంటలతో వర్ధిల్లాలని కోరుకున్నారు. పశువులు చాలా లేకపోవడంతో, మూగ జీవాలు కుక్కలను అలంకరించి బెదిరించారు. కార్యక్రమంలో గ్రామంలోని రైతులు ప్రజలు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా గౌరమ్మ పండుగ



రాయచోటి,జనవరి 16, ప్రభాత వార్త :

గొర్లముదివీడు చెర్లోపల్లెలో గౌరమ్మ పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించారు. యువతి యువతులు గౌరమ్మ పాటలు పాడుతూ ఊరేగింపుగా ఊరంతా తిరిగి మాండవ్య నదిలో నిమజ్జనం చేశామని శ్రీరామాలయం కమిటి మెంబర్స్ తెలియజేశారు. చెర్లోపల్లెలో కొన్ని సంవత్సరాల నుండి సాంప్రదాయ బద్ధంగా కుల మత బేధం లేకుండా కనుమ పండుగ రోజు గౌరమ్మ పండుగ గ్రామ ప్రజలు జరుపుకొంటారు. ఈ పండుగకు ఈ ఊరి బిడ్డలు, మహిళలు అందరూ వచ్చి భక్తి పూర్వకంగా అమ్మవారిని పూజిస్తారు. మహిళలు కోరిన కోర్కెలు తీర్చే మహాతల్లి గౌరమ్మని ప్రగాఢ నమ్మకం. ఇలాంటి పండుగలు ప్రజల మధ్య ఐకమత్యం, స్నేహాభావం ఏర్పడుతుంది. ప్రజల మధ్య ఈర్షద్వేషాలు లేకుండా కొనసాగుతాయని, గ్రామ ప్రజల విశ్వాసం. ఈ కార్యక్రమంలో గొర్లముదివీడు ప్రజలు, చుట్టు పక్కల గ్రామాల ప్రజలు, బంధువులు, గ్రామ పెద్దలు భారీగా పాల్గొన్నారు.

## ఘనంగా గోపగుడిపల్లి గుండు గంగమ్మ జాతర ఉత్సవాలు

రామాపురం, జనవరి 16, ప్రభాతవార్త:



మండలంలోని గోపగుడిపల్లి కస్పా నందు మంగళవారం గుండు గంగమ్మ జాతర ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ జాతర సందర్భంగా గ్రామం లోని ప్రతి ఒక్కరూ అమ్మవారికి ఉదయం నుంచి భక్తి శ్రద్ధలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి తమ తమ మొక్కుబడులు చెల్లించు కున్నారు. అమ్మవారికి బోనాలు పడతూ తమ మొక్కులు చెల్లించుకున్నారు. రాత్రికి కొన్ని రకాల సాంస్కృతిక కార్యక్రమాలు కోలాటాలు, చెక్క భజనలు, హరికథలు నిర్వహించారు. ఈ జాతర పూర్వం పెద్దల కాలం నుంచి సంకురాత్రి పండగ కనుమ రోజున ఈ జాతర నిర్వహిస్తారని ఆలయ కార్యనిర్వాహకులు పందోళ్లపల్లి బలరామయ్య తెలిపారు. ఈ జాతరకు గ్రామంలోనే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుంచి ఇతర మండలాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు, ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధి పాతికేళ్ళు వెనక్కి వెళ్ళింది

- తాడేపల్లిలో ఐదేళ్ళు జగన్‌ది కుంభకర్ణుణి నిద్రే
- టిడిపిలో చేరనున్న 40మంది వైసిపి ఎమ్మెల్యేలు



మదనపల్లె, జనవరి 16 ప్రభాతవార్త :

రాష్ట్ర అభివృద్ధి వైసిపి పాలనలో పాతికేళ్ళు వెనక్కి వెళ్ళిందని, ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్ళు తాడేపల్లి ప్యాలస్‌లో కుంబకర్ణుడిలా నిద్రపోయా రని మాజీ ఎమ్మెల్యే షాజహాన్‌బాషా విమర్శించారు. పట్టణంలోని మంగళవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ఏపిలో యువత ఉద్యోగాలు లేక తీవ్రంగా నష్టపోయారని, అభివృద్ధి చేయడం చేతకాక అరాచకాలకు, రౌడీయిజాలకు పాల్పడుతూ రాష్ట్రం వెనుకపాటుతనానికి కారకులు అయ్యారన్నారు. ముఖ్యమంత్రి చేస్తున్న నిరంకుశ పాలన చూడలేక అధికార పార్టీకి చెందిన 40మంది ఎమ్మెల్యేలు టిడిపి జాతీయ నాయకులు చంద్రబాబునాయుడు నాయకత్వంలో పనిచేసేందుకు టిడిపిలో చేరుందుకు సిద్దంగా ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు నాయకులు బాలుస్వామి, నవీన్‌చౌదరి, నాగూర్‌వల్లి, నాదేళ్ళ శివప్రసాద్, కమలమ్మ్రి క్రిష్ణ, ప్రవీన్‌రెడ్డి, రాయల్, బాలమణిశఖర్, రఘునాథ్‌నాయుదు, నిమ్మనపల్లె జయన్న, నాగమణి, శీన, ఈశ్వరమ్మ, హరి, హసీనా, రసూల్, ఇంతియాజ్, జబి, షమీ ఉల్లా, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## భార్యతో గొడవ పడి ఆత్మహత్య

మదనపల్లెక్రైం, జనవరి 16 ప్రభాతవార్త :



కుటుంబ కలహాలతో ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన విషాదకర ఘటన సోమవారం మదనపల్లెలో జరిగింది. రెండవ పట్టణ పోలీసుల కథనం మేరకు మదనపల్లె మండలంలోని సిటిఎం గ్రామం రేగడకు చెందిన సారంగుల మల్లికార్జున(28) మదనపల్లెలోని అమ్మచెరువుమిట్టలో కాపురం ఉంటూ టైల్స్‌పని చేసేవాడు. కుటుంబ సమస్యలపై భార్య మాదవితో ఘర్షణ పడ్డాడు. అనంతరం మనస్థాపం గురై మల్లికార్జున ఇంటిలోని కమ్మికి చీరతో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు కలరు. పోలీసులు మృతదేహాన్ని పంచనామా నిమిత్తం జిల్లా ఆసుపత్రి మార్చురీకి తరలించారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## వైసిపి ఇన్‌చార్జ్ నిస్సార్‌ను కలసిన చైర్‌పర్సన్ మనూజారెడ్డి



మదనపల్లె, జనవరి 16 ప్రభాతవార్త :

మదనపల్లె నియోజకవర్గ వైకాపా ఇన్‌చార్జ్ నిషార్‌అహ్మద్‌ను మంగళవారం ఆయన స్వగృహంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మనూజారెడ్డి కలిశారు. ఆమెతో పాటు జడ్పిటిసి ఉదయ్‌కుమార్, మున్సిపల్ కౌన్సిలర్లు మొబీనా, ఎం.వి.రమణారెడ్డి, ఆర్‌వి.వివారెడ్డి, గాంధీ, కరీముల్లాలు కలసి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. వైకాపా గెలుపుకు సాయిశక్తులా కృషి చేస్తామని వెల్లడించారు. వీరితో పాటు నియోజకవర్గంలోని పలువురు సర్పంచ్‌లు, ఎంపిటిసి లు కలసి శుభాకాంక్షలు తెలిపారు.

## క్షుద్రపూజలతో భయాందోళనలో జనం



ముద్దనూరు, జనవరి 16, ప్రభాతవార్త

ముద్దనూరు-జమ్మలమడుగు ప్రధాన రహదారి సిలువ క్లాస్ రోడ్డు నందు మంగళవారం నాడు క్షుద్ర పూజలు చేసిన ముగ్గును చూసి జనాలు భయాందోళనకు గురౌతున్నారు. వివరాల్లోకి వెలితే సంక్రాంతి పండుగ సంధర్భంగా గ్రామంలోని ప్రజలు రేగి పండ్ల కోసం అని ఆ ప్రాంతానికి వెల్లడంతో అక్కడ వేసిన ముగ్గును మరియు నల్లకోడిని బలి ఇవ్వడం, కాల్చిన బట్టలు, మద్యం సీసాల అనవాళ్లు చూసి భయభ్రాంతులకు గురయ్యారు. ఈ విధంగా ఇక్కడ క్షుద్ర పూజలు చేసి ఉంటారని గ్రామస్థులు భావిస్తున్నారు. కావున ప్రజలు ఎవరు ఇలాంటి మూఢ నమ్మకాలను నమ్మవద్దని ఇలాంటి వాళ్లు ఎవరైనా ఉన్న ముద్దనూరు పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని కోరడమైనది.

## క్షణికావేశంలో దాడి ఘటనలో వ్యక్తి మృతి

ముద్దనూరు, జనవరి 16, ప్రభాతవార్త



మండల పరిధిలోని దేనేపల్లి గ్రామానికి చెందిన చిన్న బాలయ్య(55)ను సోమవారం గంగమ్మ గుడి ఆలయంలో జరిగిన దాడి ఘటనలో టెంకాయలు వలిచే ఇనుక కడ్డితో ఎడమ వైపు ఎదపై బలంగా పొడవగా పెద్ద రక్త గాయము అయినందున బంధు వులు 108 వాహణంలో జమ్మలమడుగు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొని వెల్లగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పోలీ సులు పేర్కొన్నారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు మండల పరిధిలోని దినేపల్లి గ్రామానికి చెందిన చిన్న బాలయ్య, రామాంజినేయులు అదే గ్రామానికి చెందిన గంగాధర్, పుల్లయ్య ఓ పెల్లి విశయమై మాట్లాడుతూ ఇరువురికి మాట మాట పెరిగి క్షణికావేశంలో టెంకాయలు వలసే కడ్డీతో పుల్లయ్య, గంగాధర్ దాడి చేసినట్లు పోలీసులు వివరించారు. మృతుని భార్య బాలక్క ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ముద్దనూరు ఇంచార్జ్ ఎర్రగుంట్ల సీఐ ఈశ్వరయ్య తెలిపారు.

# ఊరంతా...సంక్రాంతి సంబరాలు

ఎటుచూసినా ఆవులకు రంగు...రంగు బుడ్డలు

ఇంటిముందు రంగువల్లులతో కళకల



రామసముద్రం, జనవరి 16 ప్రభాతవార్త :

సంక్రాంతి పండుగ సంబరాలను హిందువులు మూడు రోజులు పాటు ఘనంగా జరుపుకొన్నారు.రామసముద్రం నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల్లో వేకువజామునే ఆడపడుచులు ఇంటిముందు గొబ్బెమ్మలు పెట్టి రంగురంగుల ముగ్గులను వేశారు. ఉపవాసాలు ఉండి పండుగ కార్యక్రమాలు నిర్వహించారు. మంగళవారం వేకువజామున ఉపవాసాలతో ఆలయానికి వెళ్ళి పూజలు నిర్వహించారు. అదే రోజు మహిళలు ప్రత్యేకంగా పొయ్యిలు ఏర్పాటు చేసి పాలు పొంగించి తీపి పొంగళ్ళు చేశారు. పొంగళ్ళను అందరికి పంచిపెట్టారు. పలు రకాల పిండి వంటలను వండి ఆరగించారు. మంళవారం సాయంత్రం పశువుల పండుగను ఘనంగా నిర్వహించారు. పశువులను రంగులతో కొమ్ములను అలంకరించి, బుడ్డలు కట్టారు. గ్రామం పురవీధుల గుండా ఊరేగింపుగా తీసుకెళ్ళారు. ఎక్కడ చూసినా రంగు రంగుల బుడ్డలతో ఆవులు దర్శన మిచ్చాయి. సాయంత్రం కాటంరాజు గుడికి తీసుకెళ్ళి అక్కడ చిట్లాకుప్పలు వేసి రగులుతున్న అగ్గి చుట్టూ ఆవులను తిప్పారు. స్థానిక పూజారులు హాజరైన వారికి ప్రసాదాలు పంచిపెట్టారు. ఆవులు, ఎద్దులు రోగాలు రాకుండా తీర్థాలు, వేప పిండితో తయారు చేసిన అన్నం ముద్దను పంచిపెట్టారు. అనంతరం అక్కడ పూజలు నిర్వహించుకొని ఇంటికి చేరుకొని అలంకరణలో ఉన్న పశువులను గాటిల్లో కట్టి పచ్చిమేత వేశారు. పితికిపప్పుకూర, దోసెలు వండి రుచురుచులతో తిన్నారు. శాఖాహారం కూడా వండి తిన్నారు. మహిళలు గొబ్బియాల్లో.. గొబ్బియా ల్లో అంటూ ఇంటింటా వెళ్ళి దానధర్మాలు చేయాలని పాటలు పాడారు. దూడూ బసవన్నను అక్కడక్కడా తిప్పారు. మహిళలు రాత్రి సమయాల్లో కూడా ముగ్గులతో ఇంటిముందు అలంకరణలు చేశారు. ఆవులకు పూలదండలతో అలంకరించి హారతులు ఇచ్చారు. ముగ్గుల పోటీల్లో మహిళలకు బహుమతులు అందుకోవడం జరిగింది.

### వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు సింగం రామక్రిష్ణారెడ్డి :-

ఉలపాడు పంచాయితీ దిన్నెపల్లెలో జరిగిన సంక్రాంతి వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సింగం రామక్రిష్ణారెడ్డి పాల్గొన్నారు. రైతులకు వర్షాలు బాగాపడి పంటలు బాగాపండాలని ఆయన ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రజనరల్ సెక్రటరీ శ్రీదేవి, ఆర్టీఆర్‌ఛైర్మెన్ మంగీదరాజు, ఖాదర్‌బాషా, గంగిరెడ్డి, రెడ్డప్ప, సైదా, ఈశ్వరయ్య, ఆంజినేయులు, పురుషోత్తం, శ్రీనివాసులు, లక్ష్మీపతి, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## కొనిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం



ప్రొద్దుటూరు, జనవరి 16, ప్రభాతవార్త

కొనిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం సుమారు 2వేల మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తపల్లె సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి ఆధ్వర్యంలో భారీ కేక్‌ను కట్‌చేసి ఎమ్మెల్సీ రమేష్‌యాదవ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రమేష్‌యాదవ్ మాట్లాడుతూ తన 42వ పుట్టినరోజున ఆశీర్వదించేందుకు జిల్లా నలుమూలల నుండి అభిమానులు, వైసిపి కార్యకర్తలు తరలి రావడంపై సంతోషం వ్యక్తం చేశారు. ఇంతటి గౌరవాన్ని అందించిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, ఎంపీ అవినాష్‌రెడ్డికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాబోయే 2024 ఎన్నికలలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిగా గెలిపించుకునేందుకు కృషి చేస్తామని తెలిపారు. కొనిరెడ్డి శివచంద్రారెడ్డి మాట్లాడుతూ నియోజికవర్గంలో తామ కూడ ఎమ్మెల్యే అభ్యర్థి రేసులో ఉన్నామని అవకాశం ఇస్తే 30వేల మెజార్టీతో గెలిచి సీఎం జగన్‌మోహన్ రెడ్డికి కానుక అందిస్తామని పేర్కొనడం విశేషం. కార్యక్రమంలో కౌన్సిలర్లు మురళీధర్‌రెడ్డి, ఇర్ఫాన్ బాష, షేక్ మునీర్, రాజుపాళెం మండలం మాజీ జడ్పీటీసీ భాస్కర్, వైసిపి నాయకులు దుగ్గిరెడ్డి రఘునాధరెడ్డి, ఘంటసాల శ్రీనివాసులు, వాసు, శ్రీధర్ పాల్గొన్నారు.

## తొగట వీర క్షత్రియ సేవాసంఘం ఆధ్వర్యంలో శ్రీలీనకు ఆర్థిక సహాయం



ప్రొద్దుటూరు, జనవరి 16,ప్రభాతవార్త

ప్రొద్దుటూరు పట్టణంలోని ఎంబిబిఎస్ రెండవ సంవత్సరం అభ్యసిస్తున్న కుమారి గాలి శ్రీ లీనకు శ్రీ చౌడేశ్వరి దేవి తొగట వీర క్షత్రియ సేవాసంఘం ప్రొద్దుటూరు వారి ఆధ్వర్యంలో 20వేల రూపాయలు ఆర్థికసహాయం అందించారు. గతంలో మొదటి సంవత్సరం ఎంబిబిఎస్ అభ్యసించేందుకు 30వేల ఆర్థికసహాయం అందించినట్లు అధ్యక్షులు బండారు సూర్యనారాయణ తెలిపారు. అలాగే ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం అభ్యసిస్తున్న గంజికుంట లలిత అనే అమ్మాయికి పూర్తి ఫీజు 25వేలు చెల్లించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొగట వీర క్షత్రియ కులానికి చెందిన నిరుపేదలు ఉన్నత విద్యను అభ్యసించేందుకు సంఘం తోడుగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఉమ్మడిశెట్టి చౌడయ్య, సభ్యులు మోతుకూరు సుబ్బయ్య, బొలిశెట్టి రామయ్య, గాలి లక్ష్మినారాయణ, టీచర్లు గోవిందు, తులసీ, ఈశ్వరయ్య, మద్దూరు సుబ్బయ్య, అమ్మాయి తల్లిదండ్రులు గాలి విజయ, రెడ్డన్న పాల్గొన్నారు.

## ఆర్కే 2024 క్యాలెండరు విడుదల

కడప వైద్యవిభాగం, జనవరి 16, ప్రభాతవార్త



ఆర్కే ర్యాల్ కరీం సేవా సమితి 2024 క్యాలెండర్లను సంక్రాంతి సందర్భంగా టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి మంగళవారం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మాజీ నగర అధ్యక్షులు జిలానీ బాషా, ప్రముఖ వైద్యురాలు డా.నూరి, రీసెంట్ విద్యా సంస్థ డైరెక్టర్ ధని, సాదక్, కటిక మహబూబ్ పీర్ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు రా కదలిరా!

బహిరంగ సభను విజయవంతం చేద్దాం

టిడిపి రాష్ట్ర నాయకులు సీఎం సురేష్‌నాయుడు పిలుపు



ప్రొద్దుటూరు, జనవరి 16, ప్రభాతవార్త

రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడుతూ టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు చేపడుతున్న రా..కదలిరా అంటూ ఈనెల 19వ తేది కమళాపురంలో నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభకు తరలివచ్చి జయప్రదం చేయాలని రాష్ట్ర టిడిపి నాయకులు సీఎం సురేష్‌నాయుడు పిలుపునిచ్చారు. మంగళవారం తన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కడప జిల్లా స్థాయిలో జరుగుతున్న ఈ సభకు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ నేపధ్యంలో చలో కమళాపురం కార్యక్రమానికి ప్రొద్దుటూరు నుంచి సీఎం సురేష్‌నాయుడు ఆధ్వర్యంలో 40బస్సులు, 200కార్లు, 500ద్విచక్ర వాహణాలలో కమళాపురం బహిరంగ సభకు తరలివెల్లేందుకు సిద్ధం చేసినట్లు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వీఎస్ ముక్తియార్ తెలిపారు. రాష్ట్ర తెలుగుయువత అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు మాట్లాడుతూ రాష్ట్ర యువతను జాబ్ క్యాలెండర్‌తో వైసిపి ప్రభుత్వం మోసం చేసిందన్నారు. రాబోయే ఎన్నికలలో వైసిపిని తరిమికొట్టేందుకు టిడిపి శ్రేణులను సమాయత్తం చేసే దిశగా కమలాపురంలో నిర్వహించే సభను ప్రొదుటూరు నియోజికవర్గం నలుమూలల నుండి తరలివచ్చి జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. మీడియా సమావేశంలో సీఎం సురేష్‌నాయుడు గారితో పాటు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వీఎస్ ముక్తియార్, రాజుపాళెం మాజీ మండలాధ్యక్షులు శెట్టిపల్లె ప్రభాకర్‌రెడ్డి, ఎస్‌ఆర్‌ఐటి కాలేజి చైర్మెన్ బసిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, రాష్ట్ర తెలుగుయువత అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు, మాజీ కౌన్సిలర్ ఖలీల్‌బాష, చెన్నయ్య, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## రాబోయే ఎన్నికల్లో సగర కులస్థులకు సీట్లు కేటాయించండి

జిల్లా అధ్యక్షులు మాదాసు మురళీ



ప్రొద్దుటూరు అర్బన్, జనవరి 16, ప్రభాతవార్త

స్థానిక కడప జిల్లా సగర సంఘం కార్యాలయంలో కడప జిల్లా సగర సంఘం క్యాలెండర్‌ను ఆ సంఘము గౌరవాధ్యక్షులు బెడుదూరు రామకృష్ణ, రాష్ట్ర సగర జేఏసీ గౌరవఅధ్యక్షులు పంజగాల మురళీతో స్థానిక కార్యాలయంలో సగర సంఘం 11వ వార్షికోత్సవ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సగర కులస్థుల దామాషా ప్రకారం అన్ని పార్టీలు సీట్లు కేటాయించాలని డిమాండ్‌చేశారు. రాష్ట్రంలో సగర కులస్థులు దాదాపు 25లక్షలు ఉన్నా వారికి కేవలం ఓటు వేసే యంత్రాలు మాదిరి చూస్తారే తప్ప వారికి సరైన ఆర్థిక రాజకీయ పరంగా అభివృద్ధి చేసే కార్యక్రమాలు ఏవి చేయలేదన్నారు. ఈ ప్రభుత్వం కార్పొరేషన్ చైర్మెన్‌తో పాటు సభ్యులని నియమించిన నిధులు కేటాయించకుండా నిర్వీర్యం చేశారని పేర్కొన్నారు. సగర కులస్థులని గుర్తించని పార్టీలని బంగాళాఖాతంలో విసిరివేయాలన్నారు. ఈ సారి సగర కులస్థుల దామాష ప్రకారం సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు కొత్తపల్లె నరసింహా, బండి కేశవ్, వంగనూరు లక్ష్మీనారాయణ, రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ కొండయ్య, మోడబోయి హరి, సానా మల్లికార్జున, రిటైర్డ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పొన్న పరమేష్, హెడ్‌మాస్టర్ ఉలికంటి సూర్యనారాయణ, రెడ్డిపల్లె ఆంజనేయులు, మొగలి రామాంజనేయులు, గోవిందు పాల్గొన్నారు.

## నేడు మేలుకో బీసీ కార్యక్రమం



ప్రొద్దుటూరు అర్బన్, జనవరి 16, ప్రభాతవార్త

స్థానిక పద్మశాలీయ కళ్యాణ మండపంలో బుదవారం సాయంత్రం 4గంటలకు మేలుకో బీసీ ప్రజాతంత్ర చర్చా వేదిక నిర్వహించనున్నట్లు పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెన్నా సరళాదేవి తెలిపారు. ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం మేలుకో బీసీ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ జనాభాలో అధికశాతం బీసీలు ఉన్నా రాజ్యాధికారం సంపాదించుకోలేక పోతున్నామన్నారు. రాజకీయ పార్టీలు బీసీలను ఓటు బ్యాంకుగా వాడుకుంటున్నాయే తప్ప సంక్షేమానికి కృషి చేయడం లేదన్నారు. అన్ని రాజకీయ పార్టీలు రానున్న ఎన్నికలలో బీసీలకు ఎమ్మెల్యే, ఎంపీ సీట్లను కేటాయించాలని డిమాండ్‌చేశారు. మేలుకో బీసీ కార్యక్రమానికి ముఖ్య అతిధు లుగా ఎమ్మెల్సీ రమేష్‌యాదవ్, మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ బచ్చలపుల్లయ్య, బీసీ సమాఖ్య అధ్యక్షుడు డాక్టర్ సోమా లక్ష్మినరసయ్య, బీజేపి నియోజికవర్గ ఇంచార్జ్ గొర్రె శ్రీనివాసులు తదితరులు పాల్గొంటారన్నారు. అన్ని బీసీ కులాల నాయకులు, ప్రతి నిధులు పాల్గొని తమ సూచనలు, సలహాలను ఇవ్వాలని కోరారు. బీసీ నాయకులు పాణ్యం సుబ్బరాయుడు, సంధు శివనారాయణ, శ్రీనివాసా చారి, కృష్ణయ్యయాదవ్, రామకృష్ణ, రామదాసు పాల్గొన్నారు.

## డ్రైవర్లు తప్పనిసరిగా ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలి

పీలేరు, జనవరి 16 ప్రభాతవార్తః



స్థానిక డిపో గ్యారేజీ ఆవరణంలో 15 నుంచి ఫిబ్రవరి 14వ తేదీ వరకు రోడ్డు భద్రతా మాసోత్సవాల డిపో మేనేజరు బండ్లకుమార్ ఆధ్వర్యంలో ప్రారంభమైయ్యాయి. మాసోత్సవాల సభకు ముఖ్యఅతిథిగా సీఐ మోహన్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ డ్రైవింగ్ చేసేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు సూచనలు వివరించారు. ప్రమాదాలు లేకుండా ఉండటానికి డ్రైవర్లు ఎల్లప్పుడు అప్రమత్తంగా డ్రైవింగ్ చేయవలెనన్నారు. పీలేరు డిపో జీరో యాక్సిడెంట్ డిపోగా పేరు తీసుకు రావడానికి ప్రతి ఒక్కరు కషిచేయాలన్నారు. ఈకార్యక్రమంలో గ్యారేజీ ఇన్‌చార్జి హరినాథరెడ్డి, రెడ్డెప్ప, ఆనంద్, మోహన్, అసోసియేషన్ యూనియన్ నాయకులు, పీఎస్‌ఎం రాజు, ఏఆర్ చంద్ర, హెచ్‌ఎం బాబు, హబీబుల్లా, సూపర్‌వైజర్లు, ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప సంక్రాంతి పూజలు

రాజంపేట అర్బన్, జనవరి 16 ప్రభాతవార్త



రాజంపేట పట్టణం జాతీయ రహదారిపై వెలసిన అయ్యప్ప ఆలయంలో మకర సంక్రాంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఉత్తరా నక్షత్రం కనిపించిన తర్వాతే మకరజ్యోతి దర్శనం పొన్నాం బలమేడుపై కనిపిస్తోంది. అందుకే ప్రతినెలా అయ్యప్పస్వామికి ఉత్తరా నక్షత్ర పూజలు నిర్వహిస్తారు. రాజంపేట అయ్యప్ప ఆలయంలో కూడా సోమవారం ఆలయ గురుస్వామి సత్యనారాయణ, ఆలయ పురోహితుడు కాళీ చరణ్‌లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్ప మూలవిరాట్‌కు పంచామృతాభిషేకాలను నిర్వహించారు. అనంతరం అయ్యప్పకు చందన అభిషేకాన్ని నిర్వహించారు. చందనంతో అయ్యప్పకు ప్రత్యేక అలంకరణ చేశారు. ప్రత్యేక నగలును కూడా అయ్యప్పకు అలంకరించారు. అనంతరం శబరిమలలో జ్యోతి దర్శనం తర్వాత కర్పూర హారతి వెలిగించి అయ్యప్పకు సమర్పించారు. ఈ కార య క్రమంలో అయ్యప్ప పాలకమండలి అధ్యక్షులు పాల ప్రకాష్, దాము ఆచారితో పాటు గురుస్వాములు వెంకటసుబ్బయ య, రమేష్, పొత్తపి రమణ

## ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు పంపిణీ



రాజంపేట అర్బన్, జనవరి 16 ప్రభాతవార్త

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని రాజంపేటలోని తెలుగుదేశంపార్టీ ఇన్‌ఛార్జి బత్యాల చెంగల్‌రాయులు నివాసం వద్ద ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. తెలుగుదేశంపార్టీ అధినేత చంద్రబాబు ప్రకటించిన 6 అంశాలకు సంబంధించి ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు చెంగల్‌రాయుడు పార్టీ నాయకులతో కలిసి బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార య్క్రమంలో పార్టీ నాయకులు టి.లక్ష్మీనారాయణ, ఎస్‌వి రమణ, అబూబకర్, గుగ్గిళ్ల చంద్రమౌళి, చిన్నయ్య, అనసూయమ్మ, తదితరులు పాల్గొన్నారు. జ్యోతి, ముంతాజ్, తదితరులు పాల్గొన్నారు.

## అన్న ఆశయాలను నెరవేరుస్తా

వైసిపి సీనియర్ నేత కొల్లం గంగిరెడ్డి



రైల్వేకోడూరు రూరల్, జనవరి 16 ప్రభాతవార్త

రైల్వేకోడూరు నియోజకవర ్గంలోని దివంగత నేత కొల్లం బ్రహ్మానందరెడ్డి ఆశయాలను నెరవేరుస్తానని ఆయన తమ్ముడు కొల్లం గంగిరెడ్డి అన్నారు. మంగళవారం రైల్వేకోడూరులో విలేకరులతో మాట్లాడుత తన అన్న కొల్లం బ్రహ్మానందరెడ్డి జ్ఞాపకార్థంగా తన స్వగ్రామంలో భారీ క్రికెట్ పోటీలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా క్రికెట్ క్రీడాకారులు క్రీడల్లో పాల్గొని మొదటి బహుమతి లక్ష, 2వ బహుమతి 50 వేలు, 3వ బహుమతి 25 వేలు అందజేస్తున్నామని అన్నారు. ముఖ్యంగా ఇక ప్రతియేటా తన అన్న పేరుతో పలు సంఘ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా వైసిపి నాయకులు మకర సంక్రాంతి పండుగను పురస్కరించుకుని కొల్లం గంగిరెడ్డిని శాలువాలు, పూలమాలలతో ముంచెత్తారు.

## చంద్రబాబుకు చిట్వేలి నాయకులు సంక్రాంతి శుభాకాంక్షలు



చిట్వేలి, జనవరి 16 ప్రభాతవార్త

టిడిపి జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సంక్రాంతి పండుగకు తన పుట్టిన ఊరు నారావారిపల్లెకు సోమవారం వచ్చిన సందర్భంగా చిట్వేలి టిడిపి సీనియర్ నాయకులు కాకర్ల లారీ సుబ్బరాయుడు, బాలు రామాంజనేయుడులు ఆయనను కలిసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. రైల్వేకోడూరులో టిడిపి గెలుపుదిశగా మీరంతా కలిసి పనిచేయాలని, సార్వత్రిక ఎన్నికల్లో మనం విజయం సాధిస్తామని తమ నాయకుడు చంద్రబాబు నాయుడు సూచించినట్లు లారీ సుబ్బరాయుడు తెలిపారు.

## మిన్నంటిన కనుమ ఉత్సవాలు



ప్రొద్దుటూరు క్రైం, జనవరి 16, ప్రభాతవార్త

పల్లవోలు గ్రామంలో కనుమ పండగ సందర్భంగా మంగళవారం ఉత్సవాలు మిన్నంటాయి. రాముల వారిని ఊరేగింపుగా తిప్పుతూ ఆటల పోటీలు నిర్వహించారు. అడుగడుగునా కుటుంబ సభ్యులు స్వామి వారికి టెంకాలు కొడుతూ తమ మొక్కులు చెల్లించుకున్నారు. స్వామి వారి ఉత్సవం తిలకించేందుకు అధిక సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు.

## వెల్లాల శ్రీచెన్నకేశవస్వామి, శ్రీభీమలింగేశ్వరస్వామి పారువేట ఉత్సవం

రాజుపాళెం, జనవరి16, ప్రభాతవవార్త



మండల పరిధిలోని వెల్లాల పుణ్యక్షేత్రంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని అనాధిగా వస్తున్న ఆచారం ప్రకారం ప్రతి ఏడాదిలాగే సోమ వారం శ్రీదేవి, భూదేవి సమేతంగా శ్రీచెన్నకేశవస్వామి హనుమంత వాహనంపైన, శ్రీగంగా, పార్వతిదేవి సమేతంగా శ్రీభీమలింగేశ్వరస్వామి నందివాహనం పైన పారువేట ఉత్స వం అంగరంగ వైభవంగా వేదపండితుల మంత్రోచ్చరణలతో, మంగళవాయిధ్యాలతో, భక్తులు ఆలపించు భజనలు, కీర్తనలు తోపాటు చెక్కభజన సాంస్కృతిక కార్యక్రమాలతో చత్రచామర, పాలక, పరివారిక సపరివార సమేతంగా చక్రాపల్లకిలలో వెల్లాల, గోపల్లె, మల్లే వేముల, దద్దనాల, పగిడాల, కుమ్మరపల్లె, పర్లపాడు గ్రామాలలో పారువేట ఉత్స వం భక్తి ర్ధలతో ప్రత్యేక పూజలతో వైభవంగా నిర్వహించారు. ఆలయకమిటి మాజీ చేర్మెన్ కానాల విజయలక్ష్మీ, ఇ.ఓ. బి.వి.నరసయ్య వైకాపా నాయకులు బలరామిరెడ్డి ఆద్వర్యంలో పారువేట ఉత్స వం సాగింది. ఈ కార్యక్రమంలో సిఐ రమణారెడ్డి ఆద్వర్యంలో ఏయస్‌ఐలు సుబ్బారెడ్డి, సిద్దయ్యలు పోలీసులతో గట్టి బందోబస్తు నిర్వహించారు. గ్రామ గ్రామాన స్వామివారి పల్లకి ఊరేగింపులో మహిళలు పెద్దసంఖ్యలో పాల్గోన్నారు. గోపల్లె గ్రామంలో మహిళా భక్తులు తిరుప్పావైకీర్తనలుఆలపిస్తూ, ఇతర భక్తులు భజనలు చేస్తూ స్వామివారికి ఎదురొచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వాగతం పలికి ఊరేగింపుగా గ్రామంలోని చావిడి వద్దకు తీసుకెళ్ళి అనవాయితి ప్రకారం పూజలు, ఇతర కార్యక్రమాలు నిర్వహించి గ్రామం చివరి వరకు స్వాగతం ఎలాపలికారో అలాగే స్వామివారిని సాగనపట్టం విశేషం.

## పారువేట ఉత్సవంలో ఘర్షణ



రాజుపాళెం, జనవరి16, ప్రభాతవార్త

మండల పరిదిలోని గోపల్లె గ్రామంలో సోమవారం సంక్రాంతి పండుగను పరష్కరించుకొని వెల్లాల శ్రీచెన్నకేశవస్వామి, శ్రీభీమలింగేశ్వరస్వామి పారువేట ఉత్స వం సందర్భంగా రెండు వర్గాల మధ్య పంతాలు, పట్టింపులకు దిగి ఆచారం ఆనవాయితీ అంటూ వాదనకు దిగటంతో ఘర్షణ వాతావరణం నెలకొన్నది. వెంటనే ఏయస్‌ఐలు సుబ్బారెడ్డి, సిద్దయ్యలు జోక్యం చేసుకొని పోలీసు సిబ్బందితో ఇరువర్గాల వారి వాదనలు పెరగకుండా కట్టడి చేశారు. ఈవిషయమై రూరల్ సిఐ రమణారెడ్డి అదనపు బలగాలతో గ్రామానికి చేరుకొని ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగుకుండా రెండు వర్గాల వారితో చర్చించి అచారం, ఆనవాయితీలు అంటూ పంతాలకు, పట్టింపులకు దిగరాదని స్వామివారి కార్యక్రమం భక్తిశ్రద్దలతో ప్రశాతంగా జరుపుకోవాలని ఇరువర్గాల అమోద యోగ్యంగా ఆలయపాలక వర్గం, అధికార యంత్రాంగం, వేదపండితుల సలహాలతో పారువేట ఉత్స వం సాఫీగా సాగేవిధంగా పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ చర్యలు తీసు కోవటంతో ప్రశాంతంగా సాగినది దీంతో భక్తులు గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు.

## గోవులకు అభిషేకాలు



ప్రొద్దుటూరు క్రైం, జనవరి 16, ప్రభాతవార్త

ఆశ్రమంలో కనుమ పర్వదినం సందర్భంగా మంగళవారం గోశాలలోని అన్ని గోవులకు అభిషేకం, విశేష పూజ, మహానివేదన, మంగళహారతి కార్యక్రమాలు ఆశ్రమం నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్‌ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ద్వారక



రామాపురం, జనవరి 16, ప్రభాతవార్త

మండలంలోని నీలకంతరావుపేట మాజీ సర్పంచ్ జాకీర్ హుసేన్ అనారోగ్యంతో బాధపడుతూ కడప పట్టణంలోని ప్రైవేటు హాస్పిటల్‌లో శస్త్ర చికిత్స అనంతరం ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్నారు. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డి నీలకంతరావుఏపేటలోని కాజీకర్ హుసేన్ స్వగృహంలో మాజీ ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డి మంగళవారం మధ్యాహ్నం జాకీర్ హుసేన్‌ని పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథ్‌రెడ్డి మాట్లాడుతూ అల్లా ఆశీస్సులతో త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఆయన వెంట అంజనారెడ్డి, రేఖం ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కనుమ పండగ

రామాపురం, జనవరి 16, ప్రభాతవార్త



మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో గత మూడు రోజుల నుంచి సంక్రాంతి పండగను మంగళవారం ఘనంగా ప్రజలు జరుపుకున్నారు. సంక్రాంతి పండగను ఆది, సోమ, మంగళవారం మూడు రోజుల పాటు ప్రజలు ఎంతో భక్తిభావంతో నిర్వహించుకున్నారు. కుటుంబ సభ్యులు, బంధువులు కలిసి కొత్త బట్టలు ధరిం చి సంతోషంగా జరుపుకున్నారు. రైతులు తమ పశువులను రంగు రంగులతో అలంకరించి గ్రామ శివార్లలో చిట్లకుప్పలు వేసి పశువులను బెదిరిం చారు. దీనిని చూడడానికి ఆ గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చారు.

## 16 పల్లెల పార్వేటకు బయలు దేరిన మాదవరాయస్వామి

మైదుకూరు జనవరి 16, ప్రభాత వార్త

మైదుకూరు పట్టణంలోని నంద్యాల రోడ్డులోగల శ్రీదేవి భూదేవి సమేత లక్ష్మీ మాదవరాయస్వామి 16 పల్లెల పార్వేట ఉత్సవం మంగ్లవారం ఆలయ చైర్మెన్ భూమిరెడ్డి సుబ్బరాయుడు ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంబించారు, ఈ సంధర్బంగా ఆలయ చైర్మెన్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరము ఆనవాయితిగా కనుమ పండుగ రోజు మాదవరాయస్వామిఆలయము నుండి ప్రారంభమై 16పల్లెల పార్వేట ముగించుకోని నంద్యాల రోడ్డులో గల జమ్మి చెట్టు దగ్గర చక్రస్తానంతో ముగుస్తుందని తెలిపారు. ఆ కార్యక్రమంలో డైరెక్టరు ఎలిశెట్టి ప్రసాద్, శీలం లాలయ్య, భూమిరెడ్డి వెంకట సుబ్బయ్య సిద్దయ్య ఇతర భక్తాదులు పాల్గోన్నారు.

## రోడ్డు భద్రతా నియమాలు పాటించండి

– ప్రొద్దుటూరు ట్రాఫిక్ సీఐ యుగంధర్



ప్రొద్దుటూరు క్రైం, జనవరి 16, ప్రభాతవార్త

ఈనెల 15 నుంచి ఫిబ్రవరి 14 వరకు జాతీయ రహదారి భద్రతా మాసోత్స వాల సందర్భంగా ప్రొద్దుటూరు ఆర్టీసీ డిపో నందు ఆర్టీసీ డ్రైవర్లు మరియు కండక్టర్లకు రహదారి భద్రతా నియమాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రొద్దుటూరు ట్రాఫిక్ సీఐ యుగంధర్ మాట్లాడుతూ ఆర్టీసీ డ్రైవర్లు రహదారి భద్రతా నియమాలు పాటించాలని, రహదారి ప్రమాదాలు మరియు పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు తగ్గించడంలో సహకరించాలని తెలిపారు. డిపో మేనేజర్ మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ ఆర్టీసీని ప్రమాదరహితంగా సంస్థగా నిలపడంలో ఆర్టీసీ డ్రైవర్లు ప్రధాన పాత్ర పోషించాలని కోరారు.

## విక్టర్ ప్రసాద్‌కు ఘన సన్మానం



కడప కార్పొరేషన్, జనవరి 16, ప్రభాతవార్త

రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్‌ను వైకాపా ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు సి.హెచ్.వినోద్‌కుమార్ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. కడప జిల్లా పర్యటన సందర్భంగా ఎస్సీ కమిషన్ ఛైర్మన్ విక్టర్ ప్రసాద్‌కు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వైకాపా ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు సి.హెచ్.వినోద్‌కుమార్ మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి తలపెట్టిన చలో విజయవాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సి ందిగా పిలుపునిచ్చారు. స్వరాజ్ మైదానంలో 19వ తేదిన డా.బీఆర్ అంబేద్కర్ 125 అడుగుల కాంస్య విగ్రహాన్ని 19 ఎకరాల విస్తీర్ణంలో పార్కు, మ్యూజియం, మినీ థియేటర్, అనేకమైన సౌకర్యాలతో ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. దళిత సహోదరులు, దళిత మహిళలు వైఎస్‌ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, కులాలకు, మతాలకు పార్టీలకు అతీతంగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు కె.బాబు, శ్యాంసన్, టి.జ్యోతి, బండి రమణ, పల్లె శివ, సిహెచ్.సునీల్, ఎస్.లక్ష్మీనారాయణ, కె.భరత్ బాబు పాల్గొన్నారు.

## తంబళ్లపల్లెలో వైభవంగా కనుమ పండగ

తంబళ్లపల్లె, జనవరి 16, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండలంలోని ప్రజలు సోమవారం సంక్రాంతి పండగ అందమైన రంగవల్లులు, గొబ్బెమ్మలు, ప్రత్యేక పూజలతో ఘనంగా నిర్వహించు కోగా మంగళవారం కనుమ పండగ వైభవంగా జరుపుకున్నారు. ఉదయాన్నే గ్రామీణ ప్రాంతాల్లోని రైతులు తమ పశువులను శుభ్రపరచి అందంగా అలంక రించి పూజలు నిర్వహించి ఏడాది పొడవునా తన ఆర్థిక పరిపుష్టికి సహకరించిన గోమాతలకు పండిన పలు రకాల పంటలను నైవేద్యంగా సమర్పించారు. అనంతరం పశువులను గ్రామాల్లో ఊరేగింపు జరిపి చిట్లాకుప్ప వద్దకు తీసుకెళ్లి దాని చుట్టూ ప్రదక్షిణలు చేయించి కాటమరాజుకు ప్రత్యేక పూజలు నిర్వహించి రాబోయే రోజుల్లో పాడి పంటలతో పాటు అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని కోరుకున్నారు. పండగ సందర్భంగా పలు రకాల పిండి వంటలు వండుకొని పేదలకు దానధర్మాలు నిర్వహించారు. చిన్నారులు గాలి పటాలు ఎగురవేసి సంబరాలు చేసుకున్నారు. పండగ సందర్భంగా మల్లయ్యకొండ శివాలయం సోమవారం భక్తులతో కిటకిటలాడింది. అదే విధంగా మండలంలోని ఆలయాల్లో భక్తులు పెద్దఎత్తున ప్రత్యేక పూజలు నిర్వహించడం విశేషం.

## సంక్రాంతి సందర్భంగా మల్లయ్యకొండలో భక్తుల రద్దీ

తంబళ్లపల్లె, జనవరి 16, ప్రభాతవార్త

తంబళ్లపల్లెకు సమీపంలోని మల్లయ్యకొండ శివాలయం సోమవారం సంక్రాంతి పండగ సందర్భంగా వేలాది మంది భక్తుల సందర్శనతో కిటకిటలాడింది. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పుష్పాలంకరణ, తులసి మాలధారణ, అర్చనలు, అభిషేకాలు, ప్రత్యే పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తంబళ్లపల్లె నియోజకవర్గంతో పాటు కర్ణాటక రాష్ట్రం నుంచి పెద్దఎత్తున భక్తులు తరలివచ్చి శివాలయంతో పాటు గౌరీమాత ఆలయం వెలుగు మల్లమ్మగుడి, వీరన్న గెవి, నిచ్చెనకొండ, భగీరథ ప్రాంతాల్లో పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ కమిటీ ఛైర్మన్ కె.ఆర్.మల్‌రెడ్డి, ఈవో రమణ, ఆలయ కమిటీ సభ్యులు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయడంలో సఫలమయ్యారు. రాత్రి ఆలయంలో శివనామ సంకీర్తన, భజన కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించారు.

## విక్టర్ ప్రసాద్‌ను సన్మానించిన పస్తం అంజి


కడప కార్పొరేషన్, జనవరి 16, ప్రభాతవార్త:



బేడా బుడగ జంగం హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు వైసీపీ యువజన జిల్లా కార్యదర్శి పస్తం అంజి ఆధ్వర్యంలో కడపకు వచ్చిన ఏపీ ఎస్సీ కమిషన్ ఛైర్మన్ విక్టర్ ప్రసాద్‌ను కడప ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో కలిసి పూలబొకేను అందించారు. శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అంజి మాట్లాడుతూ బేడా బుడగ జంగం కులం వారికి ఎస్సీ సర్టిఫికెట్ ఇవ్వాలని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నిర్ణయం తీసుకున్నారని సంతోషం వ్యక్తం చేశారు. రాష్ట్ర క్యాబినెట్‌లో సెప్టెంబరు 25వ తేదీన బేడా బుడగ జంగం కులస్తులను ఎస్సీలుగా తిరిగి చేర్చి కేంద్రానికి పంపడం జరిగిందని గుర్తు చేశారు. ఈ విషయంలో కృషి చేసిన ఎస్సీ కమిషన్ ఛైర్మన్ ప్రసాద్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపినట్లు చెప్పారు. కార్యక్రమంలో అజయ్ కుమార్, రమేష్‌బాబు, కిరణ్, సుధీర్, సి.హెచ్.సునీల్‌కుమార్ పాల్గొన్నారు.

## వైభవంగా వెయ్యి నూతుల కోన లక్ష్మీ నరసింహ స్వామి కల్యాణం

పెండ్లిమర్రి, జనవరి 16, ప్రభాతవార్త



ఎపెండ్లిమర్రి మండలంలో చిన్న దాసరిపల్లె సమీపంలో వెలసిన శ్రీలక్ష్మి నరసింహస్వామి కల్యాణం వైభవంగా జరిగింది. భక్తులు దర్శించుకొని పూజా కార్యక్రమం నిర్వహించారు. స్వామి వారి ఊరేగింపు వైభవంగా జరిగింది. ఆలయ ధర్మ కర్త పిన్నిపాటి హరిప్రసాద్ పాల్గొన్నారు. వెల్లటూరులో వెలసిన చెన్నకేశవ స్వామి కల్యాణాన్ని భక్తులు వీక్షించారు. బండలాగుడు పోటీలు నిర్వహించి గెలుపొందిన వృశభ రాజముల యజమానులకు బహుమతులు ప్రదానం చేశారు. ఎలాంటి సంఘటనలు జరగకుండా ఎస్సై సునీల్‌కుమార్ బందోబస్తు నిర్వహించారు.

## కన్నుల పండువగా కనుమ సంక్రాంతి



సంబేపల్లె, జనవరి 16, ప్రభాతవార్త

తెలుగు లోగిళ్లలో పెద్ద పండగ జరుపుకునే సంక్రాంతి వేడుకల్లో భాగంగా కనుమ పండగను ప్రజలు ఘనంగా నిర్వహించారు. మూడు రోజుల పాటు సంక్రాంతి సంబరాలు గ్రామాల్లో బంధుమిత్రుల మధ్య పిండి వంటలతో వేడుకగా నిర్వహించారు. గోవులకు ముసుగులు తొడిగి కుప్పలు తొడిగి రంగులు వేసి బెలూన్లు గజ్జలు కట్టి డప్పు వాయిద్యాలతో ఊరేగింపుగా చిట్లాకుప్ప వద్దకు తీసుకెళ్లారు. విద్యుత్తు దీప అలంకరణలతో డప్పు వాయిద్యాలు నడుమ బాణాసంచా పేల్చుతూ చాందిని బండ్ల ఊరేగింపు నిర్వహించారు. చెక్కభజనలు, కోలాటాలు, కోడిపందేలతో మూడు రోజుల పాటు పల్లెల్లో పండగ వాతావరణం నెలకొంది. పల్లెల్లో పండగ వాతావరణం నెలకొంది. గుమ్మాల ముందు గొబ్బెమ్మలు ముగ్గులతో అలంకరించారు. సంక్రాంతి వేడుకల సందర్భంగా గ్రామాల్లో ముగ్గుల పోటీలు, క్రికెట్ పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి కనుమ పండగ సందర్భంగా బహుమతులు ప్రదానం చేశారు. ఒక్క పొద్దులతో సూర్యాస్తమయం అయిన తరువాత చిట్లాకుప్పకు నిప్పు పెట్టి పశువులను బెదిరించారు. కాటమరాజుకు పూజలు నిర్వహించి నైవేద్యం సమర్పించారు.

## సంక్రాంతి పండగకు చీరలు పంపిణీ

ఓబులవారిపల్లె, జనవరి 16, ప్రభాతవార్త:



ఓబులవారిపల్లె మండలం మంగంపేట కాపుపల్లిలో సంక్రాంతి పండగ పురస్కరించుకొని పేద మహిళలకు వైసీపీ నాయకులు, గుంత కల్లు బోర్డు మెంబర్ తల్లెం భరత్‌కుమార్‌రెడ్డి చీరలు పంపిణీ చేశారు. అన్ని విధాలా ఆయురారోగ్యాలతో ఉండాలని ఎంపీ ఎమ్మెల్యే, వైసీపీ నాయకుల ఫొటోలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామస్థులు శ్రీనివాసులురెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## తుమ్మరకుంటలో టెన్నీస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్

బి.కొత్తకోట, జనవరి 16, ప్రభాతవార్త

బి.కొత్తకోట తుమ్మరకుంటలో సంక్రాంతి పండగ సందర్భంఆ యంగ్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో టెన్నీస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ అట్టహాసంగా జరిగింది. ఈ క్రికెట్ టోర్నమెంట్‌లో తంబళ్లపల్లె నియోజకవర్గ స్థాయిలోని ఆరు మండలాల నఉంచి 20 క్రికెట్ టీములు పాల్గొన్నాయి. ఈ క్రికెట్ పోటీలలో విజేతగా నిలిచిన జట్టుకు రూ.5వేలు, రన్నర్ జట్టుకు రూ.2500 నగదు బహుమతి, ట్రోఫీలు యంగ్ ఇండియా ఫౌండేషన్ అధ్యక్షులు రాజశేఖర్ అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతి రూపంగా నలిచే పండగలలో సంక్రాంతికి ఓ ప్రత్యేకత ఉందన్నారు. ఇలాంటి సంక్రాంతి రోజున క్రికెట్ పోటీలు నిర్వహించి స్థానిక యువతలో ఐకమత్యం, సోదర భావం మానసిక ఉల్లాసంతో పాటు మన తెలుగు సాంప్రదాయాలను భావితరాలకు అందించడానికి పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యంగ్ ఇండియా ఫౌండేషన్ ఆర్గనైజర్లు నాగార్జున, శ్రీనాథ్, చిన్ని, డేవిడ్, హరి, శ్రీనివాసులు, నరేష్, శీను, రవి, ఎర్రప్ప, మరియు తుమ్మరగుంట గ్రామ ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా సంక్రాంతి పండగ

కలికిరి, జనవరి 16, ప్రభాతవార్త

కలికిరి మండలం కలికిరి ఇందిరమ్మ కాలనీలో ప్రతి సంవత్స రం లాగా ఈ సంవత్స రం కూడా హిందూ ముస్లింలు కలిసి మెలిసి సంక్రాంతి పండగ ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో వేలాది చుట్టుపక్కల గ్రామాల రైతులు తమ ఆవులను రంగరంగ వైభవంగా అలంకరించి ఇందిరమ్మ కాలనీ చుట్టూ చిట్లాకుప్ప వద్దకు తీసుకురావడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కాలనీ కలికిరి మేజర్ పంచాయతీ వార్డు మెంబర్ ఖాదర్‌బాషా మాట్లాడుతూ మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ సంక్రాంతి పండగ జరిపించుకొని సుఖ సంతోషాలతో ఉండాలని కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు.

## విక్టర్ ప్రసాద్‌ను కలిసిన బహుజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు



పెండ్లిమర్రి, జనవరి 16, ప్రభాతవార్త:

కడప ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో మంగళవారం రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్‌ను ఏపీ బహుజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అందెల బాల ఓబయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన వెంట సీమలపెంట రాజబాబు, భానుప్రసాద్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు బి.విజయ తదితరులు ఉన్నారు.

## ప్రమాద బాధితులను పరామర్శించిన టీడీపీ యువనేత



బద్వేలు , జనవరి16 (ప్రభాతవార్త )

బద్వేలు నియోజకవర్గంలోని కాశినాయన మండలం వరికుంట్ల గ్రామంలో చిన్నపాటి ప్రమాద బారిన పడిన పలువురు టీడీపీ నాయకులను మంగళవారం యువనేత రితేష్‌రెడ్డి పరామర్శించారు. ఆయన పరామర్శించిన వారిలో కొండా నరసింహారెడ్డి, బుసిరెడ్డి చంద్ర, పట్టాబి, బసిరెడ్డి వేమిరెడ్డి, దుగ్గి రెడ్డి, రమణా రెడ్డి, బసిరెడ్డి సుధాకర్‌రెడ్డి, రమణారెడ్డిలు ఉన్నారు. అలాగే ప్రయాణాలలో జాగ్రత్తలు వహించాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ ప్రక్రియను సత్వరం పూర్తి చేయాలి

– ముఖ్యమంత్రి కార్యదర్శి కె. ధనుంజయరెడ్డి (బిఏఎస్)కి వినతి



రాయచోటి,జనవరి 16, ప్రభాత వార్త :

రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరణ చేసే ప్రక్రియను సత్వరం పూర్తి చేయాలని ముఖ్యమంత్రి కార్యదర్శి కె. ధనుంజయరెడ్డిని ఏపి డిఎస్సీ కాంట్రాక్టు పారా మెడికల్ ఉద్యోగుల జెఏసి రాష్ట్ర కన్వీనర్ యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి, జిల్లా కన్వీనర్ షేక్. ఖాదర్ బాషా కలిసి విజ్ఞప్తి చేశారు. కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేసే ప్రక్రియను ప్రారంభించడానికి కీలక పాత్ర పోషించిన కె. ధనుంజయరెడ్డిని మంగళవారం ఉదయం 8.30 గంట లకు రాయచోటి పట్టణంలోని స్టేట్ గెస్ట్ హౌస్‌నందు కలిసి పూలమొక్కను అందజేసి జేఏసి తరపున కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనతో వారు మాట్లాడుతూ త్వరలో పార్లమెంట్, అసెంబ్లీలకు ఎన్నికల నోటిఫికేషన్ రానున్న నేపథ్యంలో ఎన్నికల కోడ్ వచ్చి కాంట్రాక్టు ఉద్యోగుల క్రమ బద్ధీకరణ ప్రక్రియకు ఆటంకాలు ఏర్పడకముందుగానే రెగ్యులర్ ఉద్యోగ నియామక పత్రాలు సత్వరం ఇచ్చేటట్లు ఉన్నతాధికారులకు ఆదేశించాలని విజ్ఞప్తి చేశారు.

## క్రీడలతో ఆరోగ్యంతో పాటు మానసికోల్లాసం

సుగవాసి ప్రసాద్‌బాబు



రాయచోటి,జనవరి 16, ప్రభాత వార్త :


క్రీడల వలన శారీక ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని టీడీపీ పాలక మండలి మాజీ సభ్యులు, రాయచోటి నియోజకవర్గ టీడీపీ నాయకులు సుగవాసి ప్రసాద్‌బాబు అన్నారు. రాయచోటి రూరల్ మండలం అబ్బవరం గ్రామం ఇందుకూరుపల్లెలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన పోటీలలో ఫైనల్ మ్యాచ్ సందర్భంగా ప్రసాద్‌బాబు హాజరైయ్యారు. ఈ సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొన్న క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని, అందరూ స్నేహభావంతో, ఐకమత్యంతో ఎటువంటి సమస్యలు లేకుండా టోర్నమెంట్‌ను ప్రశాంత వాతావరణంలో జరిపించినందుకు కార్యనిర్వాహకులను అభినందించారు. క్రీడల వలన మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దారుఢ్యం ఏర్పడుతుందని, క్రీడాకారుల మధ్య స్నేహభావం కూడా పెంపొందు తుంద న్నారు. ఈ క్రీడా పోటీలలో విజేతలకు విన్నర్స్ అంజి టీంకు రూ. 20 వేలు, రన్నర్స్ నక్కావాండ్లపల్లె టీంకు రూ. 10 వేలు చొప్పున నగదు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో రవీంద్రనాయుడు, ఆంజినేయులు నాయుడు, మేస్త్రీ రమణ, అంజి, సురేష్, బాలాజీ, గురప్ప పాల్గొన్నారు.

## బి.కొత్తకోటలో వైభవంగా సంక్రాంతి సంబరాలు

బి.కొత్తకోట, జనవరి 16, ప్రభాతవార్త

బి.కొత్తకోట మండలంలోని ప్రజలు సోమవారం సంక్రాంతి పండగ కన్నుల పండువగా నిర్వహించుకోగా మంగళవారం కనుమ పండగ రెండింతల ఉత్సాహంతో వైభవంగా జరుపుకున్నారు. ఉదయాన్నే గ్రామీణ ప్రాంతాల్లోని రైతులు తమ పాడి పశువులను శుభ్రపరిచి అందంగా అలంకరించి పూజలు నిర్వహించి ఏడాది పొడవునా తన ఆర్థిక పరిపుష్టికి సహకరించిన గోమాతలకు పండిన పలు రకాల పంటలను నేవేద్యంగా సమర్పించారు. అదే విధంగా తమ వ్యవసాయ నాగళ్ల పనిముట్లు, కోత కొడవళ్లను ప్రత్యేకంగా అమర్చి పూజలు నిర్వహించారు. అనంతరం అందంగా అలంకరించిన పశువులను గ్రామాల్లో ప్రత్యేక వాయిద్య బృందాలతో ఊరేగింపు జరిపి చిట్లాకుప్ప వద్దకు తీసుకెళ్లి దాని చుట్టూ ప్రదక్షిణలు చేయించి రాబోయే రోజుల్లో పాడి పంటలతో పాటు అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని కాటమరాజును కోరుకున్నారు. పేదలకు తమ స్తోమతకు తగినట్లు దానధర్మాలు నిర్వహించారు. చిన్నారులు గాలి పటాలు ఎగురవేసి సంబరాలు జరుపుకున్నారు. ప్రముఖ పర్యాటక కేంద్రమైన హార్సిలీ హిల్స్‌కు ఎన్నడూ లేని విధంగా భోగి, సంక్రాంతి, కనుమ పండగల సందర్భంగా వేలాదిగా పర్యాటకులు వచ్చి సందడి చేశారు. మండలంలోని పలు ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు గావించారు. స్థానికంగా ఉన్న ఏనుగు మల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు, దూపదీప నైవేద్యాలు నిర్వహించి అమ్మవారి ఆశీర్వాదాలు పొందారు.

## వైభవంగా సీతారాముల గ్రామోత్సవం



దువ్వూరు, జనవరి 16, ప్రభాతవార్త

దువ్వూరుకు సమీపంలోని పాత దువ్వూరులో వెలసిన శ్రీ కోదండ రామాలయానికి సంబంధించిన శ్రీసీతారామలక్ష్మణ ఉత్సవ విగ్రహాల గ్రామోత్సవం వైభవంగా జరిగింది. సంక్రాంతి సందర్భంగా విగ్రహాలను అలంకరించి గ్రామోత్సవం నిర్వహించారు. పుల్లారెడ్డిపేటలోని డిగ్రీ కళాశాలలో పార్వాట నిర్వహించి పెద్దలు కుందేళ్లను వదిలేశారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. గ్రామోత్సవంలో కోలాటం, చెక్కభజన పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరిపారు. ఎడమడక గ్రామంలో చెన్నకేశవ ఆలయంలో సంక్రాంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మన్ వెంకట సుబ్బయ్య, ఈవో శ్రీపాణి సుజయ శీల, ప్రధాన అర్చకుడు సురేంద్ర శర్మ పాల్గొన్నారు. గ్రామోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ సలహాదారు ఇరగంరెడ్డి తిరుపాల్‌రెడ్డి,జిల్లా వ్యవసాయ సలహాదారు కానాల ఓబులకొండారెడ్డి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## శిల్పారామంలో ముగిసిన సంక్రాంతి సంబరాలు

పులివెందుల రూరల్, జనవరి 16, ప్రభాతవార్త



పులివెందులలోని శిల్పారామంలో సంక్రాంతి సంబరాలు మంగళవారంతో ముగిశాయి. ఒక్క ఛాన్స్ ప్రోమో రిలీజ్ కార్యక్రమం, కామెడీ స్కిట్స్, డ్యాన్స్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమాలను ప్రేక్షకులను ఎంతగానో అలరిం చాయి. సంక్రాంతి సందర్భంగా సంబరాలు అట్టహాసంగా ముగిశాయి. కార్యక్రమంలో ఏపీ04 రామాపురం దర్శకుడు హేమారెడ్డి, సారథి మూవీ దర్శకుడు జకార్తా రమేష్, మాఊరి సినిమా పులివెందుల మహేష్, నృత్య శిక్షకులు శర్వన్, నంద, సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా బొల్లవరం ప్రసన్న వెంకటేశ్వర స్వామి పార్వేట



ప్రొద్దుటూరు అర్బన్, జనవరి 16, ప్రభాతవార్త

స్థానిక బొల్లవరంలోని ప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం సాయంత్రం పార్వేట మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఉదయం శ్రీదేవిభూదేవి సమేత ప్రసన్న వెంకటేశ్వరస్వామికి విశేశ పూజా కార్యక్రమాలు చేసి మూలవిరాట్లను నూతన పట్టు వస్త్రాలతో, వెండి కవచాలతో, పూలదండలతో శోభాయమానంగా అలంకరించారు. స్వామి వారి మూలవిరాట్‌ను ప్రత్యేకంగ రైతువలె తలపాగాతో తీర్చిదిద్దారు. సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత ప్రసన్న వెంకటేశ్వరస్వామిని ప్రత్యేకంగా రూపొందించిన వాహణంతో ఆశీనులను చేసి ఆలయ సమీపంలోని మైదానంలో పార్వేట మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ సంధర్భంగా కుందేలును వైఎస్సార్‌సీపీ నాయకుడు పోరెడ్డి నరసింహారెడ్డి కుందేలును వదిలారు. పార్వేట ఉత్సవాన్ని తిలకించేందుకు బొల్లవరంతో పాటు పట్టణం, పరిసర గ్రామాల ప్రజలు చేరుకోవడంతో ఆ ప్రాంతం ప్రజటతో కిటకిటలాడింది. భక్తులను ప్రసాదం పంపిణి చేశారు. అనంతరం స్వామివారి గ్రామోత్సవం పురవీధుల్లో గోవిందనామ స్మరణల మధ్య జరిగాయి. కార్యక్రమంలో ఆలయ కమిటీచైర్మెన్ గోనా ప్రభాకర్‌రెడ్డి, చలపతి, చాడా రామకృష్ణారెడ్డి, మురళీ, ఈఓ జగన్‌మోహన్ రెడ్డి, బొల్లవరం గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు. అలాగే మండల పరిధి నరసింహాపురంలోని లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో స్వామి, అమ్మవార్లకు పార్వేట ఉత్సవాన్ని సమీపంలోని పెన్నానదిలో నిర్వహించారు. ఈ సంధర్భంగా కుందేలు వదిలారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, భక్తులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## సంక్రాంతి సంబరాల్లో మేడా, ఆకేపాటి

ఆకేపాడులో పెద్దఎత్తున సంక్రాంతి పోటీలు



రాజంపేట అర్బన్, జనవరి 16 ప్రభాతవార్త

సంక్రాంతి సంబరాల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీలో జోష్ కనిపించింది. జడ్‌పి ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి పెద్దఎత్తున సంక్రాంతి సంబరాలను ఆకేపాటి ఎస్టేట్‌లో నిర్వహించారు. బండలాగుడు పోటీలు మహిళలకు మ్యూజికల్ ఛైర్స్, తాడు లాగే పోటీలతో పాటు ఇంకా పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. పెద్దఎత్తున తరలివచ్చిన మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార ్యక్రమంలో అమర్‌నాథ్‌రెడ్డి సోదరుడు ఆకేపాటి అనిల్‌కుమార్‌రెడ్డి, వైకాపా నేతలు పాల్గొన్నారు.

## క్రికెట్ విజేతలకు బహుమతులు



పీలేరు, జనవరి 16 ప్రభాతవార్త

నియోజకవర్గంలోని వాల్మీకిపురం మండలంలోని చింతపర్తి గ్రామంలో బత్తల నవీన్ ఆధ్వర్యంలో సందీప్ సహకారంతో పవన్‌కళ్యాణ్ పేరుపైన ఘనంగా క్రికెట్ టోర్నమెంటు నిర్వహించారు. ఫైనల్ విజేతలకు బహుమతులు ప్రధానోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సంక్రాంతి అంటే ఆటపాటలు సంబరాలు అని పండుగ పురస్కరించుకుని టోర్నమెంటు నిర్వహించి విజేతలకు శుభాకాంక్షలు తెలిపి వారికి బహుమతులు గా ప్రథమ బహుమతి రూ.20వేలు, ద్వితీయ బహుమతి రూ.12000 అందజేశారు. ఈకార్యక్రమంలో క్రికెట్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## చింతలబైలు గిరిజన కాలనీలో సంక్రాంతి సంబరాలు



పీలేరు, జనవరి 16 ప్రభాతవార్త

స్థానిక మండలం చింతలబైలు గిరిజన కాలనీలో ఆంధ్రప్రదేశ్ గిరిజన యానాది సేవా సంఘం ఆధ్వర్యంలో మంగళవారం సంక్రాంతి సంబరాలు సందర్భంగా గిరిజన యానాదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా

సంఘం రాష్ట్ర అద్యక్షులు పులి శ్రీనివాసులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ గిరిజన యానాదిసేవా సంఘం యానాది బ్రతుకుల్లో వెలుగు నింపడానికి తన వంతు కషిచేస్తుందన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి కావస్తున్నా గిరిజన యానాది బ్రతుకులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందని ప్రభుత్వ పథకాలకు కూడా అందనంత దూరంలో వారు ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సంక్రాంతి సంబరాలు నిర్వహించి అనంతరం 30 కుటుంబాలకు దుప్పట్లు పంపినీ చేశారు. రాష్ట్ర కార్యనిర్వాహక మహిళా అధ్యక్షురాలు సావిత్రమ్మ, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు, మీడియా సమన్వయకర్త జానం గంగిరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు తిరుమలశెట్టి రమణ, సుశీల దంపతులు జానం సుజాత, గానుగపెంట జయచంద్ర, పులి మల్లేశ్వరి, నాగరాజు, రవి, మహేష్, విశ్వనాథ్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా కనుమ పండుగ

కేవి.పల్లె, జనవరి 16 ప్రభాతవార్త

మండలంలో కనుమ పండుగ మంగళవారం కులమతాలకు అతీతంగా జరుపుకున్నారు. ఉదయాన్నే గ్రామాల్లో పశువుల కొట్టాలలోను, గృహాల నందు రంగుల ముగ్గులు వేసి చల్ల పెట్టి గ్రామంలోని వారంతా మూకుమ్మడిగా ఆచల్లను గ్రామ సమీపంలోని బావిలో వేశారు. అనంతరం పశువులకు స్నానాలు చేయించి చక్కగా అలంకరించారు. సాయంత్రం కాటమరాజు వద్ద వెళ్లి ఆలయంను శోభాయమానంగా అలంకరించారు. పశువులను డప్పు వాయిద్యాల మధ్య బాణా సంచాపేల్చారు. అక్కడ ప్రసాదాలను వండి పూజలు చేశారు. కాటమరాయుడు గుడి వద్ద వేసిన చిట్లా కుప్పకు పూజలు జరిపారు. చిట్లాకుప్పవద్ద ప్రదక్షలు చేసి గ్రామాలలోకి తీసుకెళ్లారు. ఈకనుమ పండుగకు వివిధ ప్రాంతాల నుంచి బంధువులు విచ్చేయడంతో ఒకరికొకరు ఆప్యాయంగా పలకరింపుతో పండుగను సంతోషంగా జరుపుకున్నారు.

## సంక్రాంతి పండగ శుభాకాంక్షలు తెలిపిన సలావుద్దీన్



కడప వైద్యవిభాగం, జనవరి 16, ప్రభాతవార్త

కడప నగరానికి చెందిన ప్రముఖ సంఘ సేవకులు సయ్యద్ సలావుద్దీన్, తెదేపా పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసరెడ్డి కడప నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి ఆర్.మాధవరెడ్డిను కలిసి వారిని ఘనంగా సన్మానించి బొకే ఇచ్చి సంక్రాంతి పండగ శుభాకాంక్షలను ప్రముఖ సంఘ సేవకులు సయ్యద్ సలావుద్దీన్ తెలిపారు. ఈ సందర్భంగా సలావుద్దీన్ మాట్లాడుతూ మత సామ రస్యానికి ప్రతీకగా సంక్రాంతి విందు ఇవ్వడం, పండగలు జరుపుకోవడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## వైభవంగా పార్వేట, పాలపొంగు



పులివెందుల టౌన్, జనవరి 16, ప్రభాతవార్త

పులివెందుల పట్టణ పరిధిలోని వాసవి కాలనీలో వెలసిన శ్రీలక్ష్మినరసింహ స్వామి పార్వేట, పాలపొంగు కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా కనుమను పురస్కరించుకుని వాసవి కాలనీలో వెలసిన శ్రీలక్ష్మి నరసింహస్వామికి ఉదయం అభిషేకాలతో కూడిన విశేష పూజలు నిర్వహించగా వాసవి పురవీధులలో స్వామి గ్రామోత్సవం నిర్వహించారు. పాలపొంగులు ఏర్పాటు చేసి గోవింద నామస్మరణతో స్వామికి నివేదించారు. ఈ సందర్భంగా స్వామి సందర్శనార్థం అధిక సంఖ్యలో వచ్చిన భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు మిట్టా శ్రీహరి, మిట్టా కరుణాకర్, మిట్టా రామ్మోహన్‌రావు, మిట్టా వెంకట సుబ్బయ్య, మిట్టా వెంకటప్రసాద్, రెండో వార్డు కౌన్సిలరు మిట్టా గంగా లక్ష్మి, దొంతు రవిశంకర్, పుల్లగూర సుధాకర్, కొప్పరపు రమణ, పుల్లగూర బాబు, సుంకు రామచంద్ర, రవిచంద్ర, రామ్సున్, దిందుకుర్తి నాగభూషణం, దిందుకుర్తి రాజేష్, దొంతు పుల్లయ్య, గంగరాజు, ఆలయ కమిటి సభ్యులు దొంతు మురళి, ఆలయ అర్చకులు వేణుగోపాలాచారి, తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన క్రికెట్ టోర్నమెంట్



కడప జనవరి 16, ప్రభాతవార్త

అయోధ్య రామయ్య క్రికెట్ టోర్నమెంట్ లో భాగంగా ఈ రోజు కడప జిల్లా చింతకొమ్మదిన్నె మండలం ఊటుకూరు గ్రామం లో గత వారం రోజులగా జరుగుతున్నటువంటి క్రికెట్ మ్యాచ్ లల్లో ఇవాళ ఫైనల్ మ్యాచ్ జరిగింది ఈ ఫైనల్ మ్యాచ్ శ్రీనివాసపురం ఊటుకూరు గ్రామాల మధ్య జరిగింది ఈ మ్యాచ్‌కి బిజెపి జిల్లా అధ్యక్షుడు వంగల శశిభూషణ్ రెడ్డి ముఖ్యఅతిథిగా వచ్చారు. అలాగే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లక్ష్మీనారాయణ రెడ్డి రాష్ట్ర కార్యదర్శి బాలకృష్ణ యాదవ్ కమలాపురం బిజెపి అసెంబ్లీ కన్వీనర్ గుత్తిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి జనరల్ సెక్రటరీ హరి ప్రసాద్ జిల్లా స్థాయి మండల స్థాయి నాయకులురావటం జరిగింది ఈ టోర్నమెంట్‌ని కమలాపురం అసెంబ్లీ కన్వీనర్ చంద్రమోహన్ రెడ్డి స్వయంగా తానే స్పాన్సర్‌గా ఉండి నిర్వహించడం జరిగింది.

## భోగి వేడుకల్లో కొరముట్ల దంపతులు



రైల్వేకోడూరు రూరల్, జనవరి 16 ప్రభాతవార్త

రైల్వేకోడూరు మండలంలోని రెడ్డివారిపల్లె ఎమ్మెల్యే స్వగ్రామంలో భోగి పండుగను ఘనంగా నిర్వహించారు. కుటుంబ సభ్యులతో ఆయన ఇంటి ముందు భాగాన ఏర్పాటు చేసిన భోగి మంటల్లో ఆయన పాల్గొని గ్రామస్థులందరితో పండుగను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి స్వర్ణకుమారి, ఎమ్మెల్యే తల్లి, సోదరుడు శేఖర్, తనయులు పునీత్‌రాయ్, రాజశేఖర్‌లు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## మహిళామండలి అధ్యక్షురాలిగా దేవతి లలిత ప్రమాణ స్వీకారం



బద్వేలు రూరల్ , జనవరి16 (ప్రభాతవార్త )

ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలిగా దేవతి లలిత మంగళవారం శ్రీ వాసవికన్యకాపరమేశ్వరి అమ్మవారి సన్నిధిలో ప్రమాణ స్వీకారం నిర్వహించారు. గతంలో ఆర్యవైశ్య మహిళా మండలి ట్రెజరర్‌గా ఉన్న దేవతి లలిత సేవలను దృష్టిలో పెట్టుకుని ఆర్యవైశ్య మహిళా మండలి స్టేట్ ఉపాధ్యక్షురాలు కొండపల్లి దేవితోపాటు పలువురు మహిళా కమిటి సభ్యులు ఒక సంవత్సర కాలం వరకు దేవతి లలితను అధ్యక్షురాలిగా నియమించడం పట్ల మంగళవారం అమ్మవారి సన్నిధిలో ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కేవి.సుబ్బారావు, గౌరవాధ్యక్షులు పీవీఎన్ ప్రసాద్, సాయిక్రిష్ణ, వైస్ ప్రెసిడెంట్ మునగా చలమయ్య, జాయింట్ సెక్రటరీలు వైభవ్ ప్రసాద్, సగళాసురేష్‌బాబు, ట్రెజరర్ చంద్రశేఖర్, మహిళా మండలి స్టేట్ ఉపాధ్యక్షురాలు కొండపలి దేవి, మాజీ అధ్యక్షురాలు చింతకుంట ధనమ్మతో పాటు పలువురు మహిళల ఆధ్వర్యంలో మహిళా మండలి అధ్యక్షురాలు దేవతి లలిత ప్రమాణ స్వీకారోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తనను మహిళా మండలి అధ్యక్షురాలిగా నియమించడం తనకెంతో సంతోషంగా ఉందని, తన పదవికి న్యాయం చేస్తూ బాధ్యతగా తన పదవి కాలంలో తాము చేసే ప్రతి కార్యక్రమానికి అందరికీ ఆహ్వానం పలుకుతూ నిరుపేద ఆర్యవైశ్యులకు తనవంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన పలువురికి ప్రత్యేక అల్పాహార విందును ఏర్పాటు చేశారు.

## కన్నుల విందుగా కనుమ పండుగ



పీలేరు, జనవరి 16 ప్రభాతవార్త

పట్టణ పరిసర ప్రాంతాల రైతులు కనుమ పండుగను అత్యంత వైభవంగా కనువిందుగా జరుపుకున్నారు. మంగళవారం సాయంత్రం కామాటంపల్లె సమీపంలో ఏర్పాటు చేసిన చిట్లాకుప్ప దగ్గరికి రైతులు తమ పశువులను తరలించారు. ముందుగా ఉత్సవ కమిటీ నిర్వాహకులు గాలిపటాల పోటీలు, రెండు విభాగాల్లో మ్యూజికల్ ఛైర్సు ఆటలపోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఆరోగ్య పరంగా పౌష్టికంగా ఉన్న పశువులకు కూడా పోటీలు నిర్వహించి పంచాయతీ సర్పంచి జీనత్‌షఫీ, వైసీపీ మండల కార్యదర్శి ఎస్ఎల్వి సంజీవయ్య చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈసందర్భంగా కార్యక్రమ దర్మకర్త శ్రీనివాసమూర్తి కాటమరాజుకు ప్రత్యేక పూజలు, అభిషేక కార్యక్రమాలు నిర్వహించి చిట్లాకుప్పకు నిప్పు పెట్టారు. కనుమ పండుగకు హాజరైన భక్తులకు ఆయన తీర్థ ప్రసాదాలను పంపినీ చేశారు. ఈకనుమ పండుగను పీలేరు పట్టణంతో పాటు పరిసర గ్రామాల మండల పరిధిలోని అనేక చోట్ల రైతులు ఎంతో భక్తి శ్రద్ధలతో ఆసక్తిగా ఆచరించారు. ఈకార్యక్రమాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పీలేరు పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఈకార్యక్రమాలను తిలకించడానికి పట్టణానికి చెందిన అనేకమంది ప్రజలు హాజరైయ్యారు. కాటమ రాజుకు ప్రత్యేక పూజలు నిర్వహించి చిట్లాకుప్పకు ఆనవాయితీగా నిప్పు పెట్టారు.

# ఊరంతా ఘనంగా సంక్రాంతి సంబరాలు

## వైభవంగా చిట్లాకుప్పలకు నిప్పులు



మదనపల్లె, జనవరి 16 ప్రభాతవార్త :

సంక్రాంతి పండుగ సంబరాలను హిందువులు ఆది, సోమ, మంగళవారం మూడు రోజులు పాటు ఘనంగా జరుపుకొన్నారు. మదనపల్లె, తంబళ్లపల్లె నియోజక వర్గంలోని గ్రామీణ ప్రాంతాల్లో వేకువజామునే ఆడపడుచులు ఇంటి ముందు గొబ్బెమ్మలు పెట్టి రంగురంగుల ముగ్గులను వేశారు. ఉపవాసాలు ఉండి పండుగ కార్యక్రమాలు నిర్వహించారు. ఆదివారం వేకువజామున బోగిమంటలు వేసుకొన్నారు. సోమవారం ఉపవాసాలతో ఆలయానికి వెళ్ళి పూజలు నిర్వహిం చారు. అదే రోజు మహిళలు ప్రత్యేకంగా పొయ్యిలు ఏర్పాటు చేసి పాలు పొంగించి తీపి పొంగళ్ళు చేశారు. పొంగళ్ళను అందరికి పంచిపెట్టారు. పలు రకాల పిండి వంటలను వండి ఆరగించారు. మంగళవారం పశువుల పండుగను ఘనంగా నిర్వహించారు. పశువులను రంగులతో కొమ్ములను అలంకరించి, బుడ్డలు కట్టారు. గ్రామం పురవీధుల గుండా ఊరేగింపుగా తీసుకెళ్ళారు. సాయంత్రం కాటంరాజు గుడికి తీసుకెళ్ళి అక్కడ చిట్లాకుప్పలు వేసి రగులుతున్న అగ్గి చుట్టూ ఆవులను తిప్పారు. స్థానిక పూజారులు హాజరైన వారికి ప్రసాదాలు పంచిపెట్టారు. ఆవులు, ఎద్దులు రోగాలు రాకుండా తీర్థాలు, వేపపిండితో తయారు చేసిన అన్నం ముద్దను పంచిపెట్టారు. అనంతరం అక్కడ పూజలు నిర్వహించుకొని ఇంటికి చేరుకొని అలంకరణలో ఉన్న పశువులను గాటిల్లో కట్టి పచ్చిమేత వేశారు. పితికిపప్పుకూర, దోసెలు వండి రుచురుచులతో తిన్నారు. శాఖాహరం కూడా వండి తిన్నారు. మహిళలు గొబ్బియాల్లో.. గొబ్బియాల్లో అంటూ ఇంటింటా వెళ్ళి దానధర్మాలు చేయాలని పాటలు పాడారు. డూడూ బసవన్నను అక్కడక్కడా తిప్పారు. పలు గ్రామాల్లో ఈ పండగ అత్యంత వైభవంగా నిర్వహించుకొన్నారు. శ్రీవారినగర్‌లోని గోవర్ధనగిరి వద్ద ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను ఘనంగాజరుపుకొన్నారు. సంక్రాంతి పండగ సందర్భంగా చిట్లాకుప్పను పేర్చి నిప్పుపెట్టి ఆవులను చిట్లాకుప్ప చుట్టూ ప్రదక్షణలు చేయించారు. కార్యక్రమంలో రైతులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

